జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 19 ఫిబ్రవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 346 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు ఫాల్గుణ మాసం శుక్లపక్షం సూర్యోదయం - ఉ. 6:44 సూర్యాస్తమయం - సా. 6:15

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## దేశవ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నిక

**మార్చి 16న ఎన్నికల నిర్వహణకు ఇసి రంగం సిద్ధం**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి18(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా 37 రాజ్యసభస్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఖాళీ కాబోతున్న రాజ్యసభ సీట్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం పది రాష్ట్రాల్లో సుమారు 37 రాజ్యసభ స్థానాలు ఖాళీ

మిగతా12లో..

## రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు

**అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు**

హైదరాబాద్,ఫిబ్రవరి18(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. ఈ మేరకు సచివాలయంలో ప్రత్యేక సమావేశాన్ని

మిగతా 2లో..

## విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

**ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించిన రాష్ట్రపతి**

**ముర్ముతో పాటు పాల్గొన్న గవర్నర్, సిఎం, డిప్యూటి సిఎం**

విశాఖపట్నం,ఫిబ్రవరి18 : దేశ తీర ప్రాంత ప్రయోజనాలు కాపాడటంలో నేవీది కీలకపాత్ర అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. సముద్ర వాణిజ్యంలో



సైతం నేవీ సుస్థిరత తీసుకొచ్చిందని పేర్కొన్నారు. విశాఖపట్నం తీరం వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ ఆర్) బుధవారం ప్రారంభమయ్యాయి. బుధవారం ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

మిగతా 2లో..

# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం



## • నెట్ జీరో స్టేట్‌గా తెలంగాణ..

- అందుకే క్యూర్, ప్యూర్, రేర్ విభజన
- పట్టణాభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం
- 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం
- ముంబయి క్లైమెట్ వీక్ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్



ముంబయి,ఫిబ్రవరి18(ప్రజాజ్యోతి): గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్‌సెట్‌లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తు న్నామన్నారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

మిగతా 12లో..

## ధరణి దోపిడిపై ఉక్కుపాదం

**తీగలాగితే డొంక కదిలినట్లుగా ధరణి వ్యవహారం**

**అక్రమాలపై కఠిన చర్యలు తప్పవు**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి**



హైదరాబాద్,ఫిబ్రవరి18(ప్రజాజ్యోతి): తీగ లాగితే డొంక కదిలినట్లుగా ధరణి పోర్టల్ వ్యవహారం ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆస్తుల రక్షణకు నిర్మించవలసిన వ్యవస్థనే ఆనాటి ప్రభుత్వంలోని కొంతమంది ప్రముఖులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నారని మండిపడ్డారు. ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన సంఘటనపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించగా దిగ్భ్రాం÷-రతి కరమైన అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఇది సాధారణ సాంకేతిక లోపం కాదని వ్యవస్థాగతంగా సృష్టించిన లోపాల ఫలితమని స్పష్టం చేశారు. సచివాలయంలోని తన కార్యాలయంలో ఉన్నతస్థాయి కమిటీతో

మిగతా 12లో..

## భారత్‌కు ఇది చరిత్రాత్మక సమయం

- గొప్ప సాంకేతిక పరివర్తన దశలో భారత్
- ఆల్ఫాబెట్, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్
- ఎఐ సమ్మిట్ కోసం భారత్‌కు సుందర్ పిచాయ్
- ప్రధాని మోడీతో భేటీ అయినట్లు వెల్లడి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి18 (ప్రజాజ్యోతి): సాంకేతిక ప్రపంచంలో భారత్ తన ముద్ర వేస్తోంది. ఇందులో భాగంగా.. గూగుల్, ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ బుధవారం న్యూఢిల్లీలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ప్రధాని మోదీ-సుందర్ పిచాయ్ మధ్య జరిగిన ఈ సమావేశం ప్రధానంగా కృత్రిమ మేధ, డిజిటల్ మౌలిక సదుపాయాల చుట్టూ సాగినట్లు సమాచారం. భారత్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక 'ఇండియా ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో పాల్గొనేందుకు ఆయన భారత్‌కు చేరుకున్నారు. సుందర్ పిచాయ్ ఈ శిఖరాగ్ర సమావేశంలో 20న కీలక ప్రసంగం చేయనున్నారు.

మిగతా 12లో..

## ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్

- స్టే ఎత్తివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ
- కిడ్నాపైన కౌన్సిలర్ యాదగిరి హాజరు
- స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్న కోర్టు

హైదరాబాద్,ఫిబ్రవరి18(ప్రజాజ్యోతి): ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్ అయ్యింది. మున్సిపల్ ఎన్నికపై గతంలో ఉన్న స్టేను తెలంగాణ హైకోర్టు ఎత్తివేసింది. ఈసీ, కలెక్టర్ తుది నిర్ణయం తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది. ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది.



ఈ ఎన్నికపై రెండు రోజుల క్రితమే హైకోర్టు స్టే విధించగా.. దాన్ని ఎత్తివేస్తూ న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది. మరోవైపు ఇబ్రహీంపట్నం 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరి మిస్సింగ్‌పై హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరుగగా.. యాదగిరిని కోర్టు ముందు హాజరుపర్చారు

మిగతా 2లో..

## రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు భవనాలు శాఖ కీలకం

- రీజినల్ రింగ్ రోడ్డు గేమ్ చేంజర్
- రోడ్డు నెట్‌వర్క్‌పై ప్రత్యేక దృష్టి అవసరం
- 2026-27 వార్షిక బడ్జెట్ ప్రపోజల్స్ పై ఆరా
- అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష



హైదరాబాద్, ఫిబ్రవరి18(ప్రజాజ్యోతి): రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు భవనాలు శాఖ ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నదని, స్పష్టమైన ప్రణాళికతో వార్షిక బ్జడెట్ ఎస్టిమేట్స్ ఉండాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఏడాది బడ్జెట్... పనుల పురోగతి..విడుదలైన నిధులపై కూలంకషంగా మంత్రి చర్చించారు. రీజినల్ రింగ్ రోడ్డు లాంటి గేమ్ చేంజర్ ప్రాజెక్టులపై

మిగతా 12లో..

# రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం

- విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం
- యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ భవనాల మరమ్మతులు
- సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల నిరంతర పరిశీలన
- లక్ష కోట్లకు పైగా నిధులతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం
- సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం జరగాలి
- దేశంలో నే మోడల్ గా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు
- ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,ఫిబ్రవరి18 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడబోదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనారిటీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, రోడ్డు రవాణా, నీటిపారుదల శాఖ, సివిల్ సప్లయిస్, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల బ్జడెట్ సమావేశాలు జరిగాయి.

మిగతా 2లో..



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

- నగరంలో అర్హుల జాబితా తయారీ
- అసంపూర్తి 2 బిహెచ్‌కె ఇళ్ల పూర్తి
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,ఫిబ్రవరి18(ప్రజాజ్యోతి): హైదరాబాద్ జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్

మిగతా 12లో..

## తెలుగు రాష్ట్రాల్లో కోర్టులకు బాంబు బెదిరింపులు

**రంగంలోకి దగిన బాంబ్ స్క్వాడ్ బృందాలు**

హైదరాబాద్/అమరావతి, ఫిబ్రవరి18(ప్రజాజ్యోతి): తెలుగు రాష్ట్రాల్లోని పలు కోర్టులకు బుధవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. హైదరాబాద్‌లోని నాంపల్లి, కరీంనగర్, రాజమహేంద్రవరం, అనంతపురం కోర్టులకు ఈ బెదిరింపులు వచ్చాయి. దాంతో ఆయా కోర్టుల్లో బాంబ్, డాగ్

మిగతా 12లో..

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టు

- మంత్రి వివేక్ కాన్వాయ్‌పై దాడి కేసు..
- బీఆర్ఎస్ ఆందోళనతో క్యాతన్‌పల్లిలో తీవ్ర ఉద్రిక్తత
- దళితనాయకుడు బాల్క అరెస్టు దుర్మార్గం
- కాంగ్రెస్ అక్రమాలను ఎదరించినందుకు అరెస్టా
- మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు
- వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి ఉంటుంది
- కాంగ్రెస్ నేతలకు కేటీఆర్ హెచ్చరిక
- బాల్క సుమన్ అరెస్టుపై తీవ్ర ఆగ్రహం



మంచిర్యాల,ఫిబ్రవరి18(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మంత్రి వివేక్ కాన్వాయ్‌పై దాడి కేసులో మాజీ ఎమ్మెల్యేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పెద్దఎత్తున బాల్క సుమన్ ఇంట్లోకి వెళ్లిన పోలీసులు.. అరెస్ట్‌కు సహకరించాలని కోరారు. ఇందుకు మాజీ ఎమ్మెల్యే ససేమిరా అనడంతో బలవంతంగా ఆయనను అరెస్ట్ చేసి పోలీస్ వ్యాన్‌లో తరలించారు. అయితే బాల్క సుమన్‌ను అరెస్ట్ చేసేందుకు వచ్చిన పోలీసులను బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. కార్యకర్తల ఆందోళనల మధ్యే సుమన్‌ను

మిగతా 2లో..

# సంపాదకీయం

## గ్రామ, పట్టణాల అభివృద్ధి లక్ష్యం కావాలి !

గ్రామాలు, పట్టణాల ఎన్నికలు పూర్తిక ఆవడంతో ఇక అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి సాగించే బాధ్యత సిఎం రేవంత్‌పై ఉంది. ఎన్నికల్లో ఎన్ని రాజకీయాలు చేసినా, అభివృద్ధి విషయంలో సమన్వయంతో అందరినీ కలుపుకుని పోవాల్సి ఉంటుంది. రానున్నది వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాల్సి ఉంది. మంచినీరు, పారిశుద్యం లాంటి సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గ్రామస్థాయిలో అవినీతి విపరీతంగా ఉంది. పంచాయితీ వ్యవహారాలను, మున్సిపల్ వ్యవహారాలను పారదర్శకంగా సాగించాలి. పూర్తిస్థాయి కంప్యూటీకరణతో పనులను వేగంగా జరిగేలా చూడాలి. ఎందుకంటే అవినీతిరహిత, పారదర్శక పాలన అన్నది గ్రామాల నుంచే ప్రారంభం కావాలి. మున్సిపాలిటీల్లో కూడా పారదర్శక విధానాలకు పెద్దపీట వేయాలి. మంచినీరు, పారిశుధ్య పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. నిధుల విడుదలలో కూడా రాజకీయాలు లేకుండా చూడాలి. గ్రామాభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర అత్యంత కీలకం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు, మున్సిపల్ ఛైర్మన్లకు పాలనా పరమైన అవగాహన కల్పించాలి. ఇప్పటికే పంచాయతీల సర్పంచ్‌లకు విడతల వారీగా శిక్షణ అందిస్తున్నారు. మున్సిపల్ ఛైర్మన్లకు, వైఎస్ ఛైర్మన్లకు కూడా శిక్షణ అందించాలని సిఎం నిర్ణయించారు. అందువల్ల పాలనా పరంగా ప్రజలకు సేవ చేసేలా శిక్షణ ఇవ్వాలి. చేయిచాపే విధానాలకు స్వస్తిపలకాలి. ఈ విషయంలో వారికి కఠినమైన ఆదేశాలు ఇవ్వాలి. పంచాయతీరాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సవివరంగా మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్పంచ్‌లు గ్రామంలో జరుగుతున్న ప్రతీ అభివృద్ధి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. ఇకపోతే కొత్తగా కొలువుదీరిన మున్సిపల్ పాలకవర్గాలకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఇచ్చిన హామీలను నెరవేర్చడం సవాల్‌గా మారనుంది. పట్టణాల్లో ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీలు కంపుకొడుతున్నాయి. అనేక వార్డుల్లో తాగునీటి సమస్యల నెలకొన్నది. విలీన గ్రామాలు, శివారు పల్లెల్లో కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. మున్సిపాలిటీల్లో పాలన గాడి తప్పింది. మౌలిక సదుపాయాలను కల్పించడంలో అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమైంది. మరోపక్క పట్టణాలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలను చేపడుతున్నా, పట్టణ ప్రణాళికశాఖ అడ్డుకోలేకపోతున్నది. పట్టణంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనా, పనులు ప్రారంభంకాక పోవటంతో అభివృద్ధికి నోచుకోవడంలేదు. మరోపక్క పారిశుధ్య నిర్వహణ పనులు సక్రమంగా చేపట్టడం లేదు. ఇన్ని సమస్యలు, సవాళ్ల మధ్య కొత్త పాలకవర్గం బోధన్ మున్సిపాలిటీలో పాలనా పగ్గాలు చేపట్టింది. వీధి కుక్కల బెడద గ్రామాలు మొదలు, పట్టణ్యాల వరకు ఉంది. కోతుల సమస్య అత్యంత దారుణంగా ఉంది. వీటి నివారణకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. లేకుంటే ఇదో పెద్ద సమస్యలగా పరిణమించడం ఖాయం. దోమలు విజృంభిస్తున్నాయి. దీనికితోడు అంటువ్యాధుల బెడద ఉంది. మిషన్ భగీరథ పేరుతో ఊదరగొట్టినా పాత మంచినీటి పథకాలకే కొత్తగా పేరు పెట్టారు. ఎక్కడా సక్రమంగా మంచినీటి వ్యవస్థ లేకుండా పోయింది. తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో పలు పట్టణాల్లో కొత్తగా వెలసిన శివారు కాలనీలకు తాగునీరు అందడంలేదు. తరచుగా తాగునీటి పైప్‌లైన్లు పగిలిపోతున్నాయి. తాగునీటి లీకేజీలను అరికట్టడం మున్సిపాలిటీలకి సమస్యగా మారింది. ఈ దశలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం 'అమృత్ 2.0' పథకం కింద పనులు చేపట్టి త్వరితగతిన పూర్తిచేయాల్సి ఉంటుంది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ఈ పనులు నత్తనడకన జరుగుతున్నాయి. వచ్చే వేసవినాటికి తాగునీటి పైప్‌లైన్ల ఏర్పాటు పూర్తిచేయాల్సిన బాధ్యత కొత్త పాలకవర్గంపై ఉంది. పెద్ద గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చారు. పలు శివారు గ్రామాలను కలిపేసారు. మున్సిపాలిటీలో పదేండ్ల క్రితం చుట్టుపక్కల ఉన్న గ్రామాలు విలీనమయ్యాయి. అక్కడి ప్రజలపై పన్నుల భారం పెరిగిందే తప్ప, అందుకు తగిన అభివృద్ధి పనులు చేపట్టడంలేదు. ముఖ్యంగా పట్టణ శివారుల్లోని కాలనీలు కనీసం రోడ్లు, డ్రైనేజీలకు నోచుకోవడం లేదు. శ్మశాన వాటికల సమస్య తీవ్రంగా ఉంది. పట్టణాల్లో కొన్నిచోట్ల దాతల సహకారంతో పునర్నిర్మించినా వందలవేల సంఖ్యలో శ్మశాన వాటికలు అధ్వాన్నంగా ఉన్నాయి. ఇకపోతే ఇంటింటికీ చెత్త సేకరణ రోజు విడిచి రోజు జరుగు తున్నప్పటికీ, ఈ సేకరణ సక్రమంగా జరగడంలేదు. పారిశుధ్య కార్మికుల కొరత, సరిపడా చెత్త వాహనాలు లేకపోవడం ఇందుకు కారణం. పెద్ద రోడ్లను శుభ్రపరిచే స్వీపింగ్ మెషిన్లను రంగంలోకి దింపాల్సి ఉంది. ఓపెన్ డ్రెయినేజీల కారణంగా అనేక పట్టణాల్లోని వార్డుల్లో దుర్గంధం వ్యాపిస్తున్నది. నీటి సరఫరా వ్యవస్థ సక్రమంగా లేదు. మిషన్ భగీరథ పైప్‌లైన్లు సరైన నిర్వహణలేక తరచూ లీకేజీలు అవుతున్నాయి. వార్డుల్లో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నా పట్టించుకునే నాథుడేలేడు. దోమల బెడద తీవ్రంగా ఉంది. ఫాగింగ్ జాడనే లేదు. ఈ సమస్యలన్నీ ఇప్పటికిప్పుడు వచ్చినవి కావు. ఏళ్లుగా రాజ్యమేలుతున్నాయి. సరైన పద్ధతిలో పరిష్కారం చేయలేదు. వీటిని పరిశీలించి పరిష్కరించడం ద్వారా సిఎం రేవంత్ రెడ్డి మేలైన పాలనకు బాటలు వేయాలి.

## ధరణి దోపిడిపై ఉక్కుపాదం

మొదటిపేజీ తరువాయి..

బుధవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆనాడు ధరణి పోర్టల్ సెక్యూరిటీ ఆడిట్ చేసిన సమయంలో గుర్తించిన లోపాలను సరిదిద్దకుండానే అంతా సవ్యంగానే ఉన్నట్లుగా నివేదిక ఇచ్చారని అలాగే మానవ ప్రమేయంతో తప్పులు చేసే విధంగా పోర్టల్ ను రూపొందించారని , భూముల లావాదేవీలకు సంబంధించి అనుమానాస్పదంగా ఉన్న భూముల సమాచారం లభించకుండా లాగిన్‌లు డిలిట్ చేశారని, అత్యంత రహస్యంగా ఉండవలసిన లాగిన్ వివరాలు లేకుండా పోయాయని ఉన్నత స్థాయి కమిటీ విచారణలో ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన భూలావాదేవీల సమాచారం లభించకుండా చేశారని ,ఫోరెన్సిక్ ఆడిట్‌లో కోడ్ ఆడిట్ నిర్వహించలేదన్న విషయం బహిర్గతమైందని, ఈ నేపథ్యంలో తక్షణమే ధరణి పోర్టల్ పై కోడ్ ఆడిట్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ధరణి పోర్టల్ నిర్వహణా బాధ్యతను టెర్రాసిస్ అనే విదేశీ సంస్థకు అప్పగించడం వల్లే సమస్యలు ఎదురవుతున్నాయని గుర్తించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి సూచనల మేరకు ధరణి లోపాలను అడ్డుపెట్టుకొని ప్రభుత్వానికి రావలసిన స్టాంప్‌డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తా మని, తప్పుచేసినవారు ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ప్రభుత్వానికి రావలసిన ప్రతిపైసాను వసూలు చేస్తామన్నారు. దీనిపై ఉన్నత స్థాయి కమిటీ ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో అలాంటి పొరపాట్లు జరగకుండా ఏ చిన్న లోపానికి తావులేకుండా అధికారుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా ప్రజలకు ఫ్రెండ్లీగా ఉండేలా భూభారతి పోర్టల్ ను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజల భూముల విషయంలో ఎటువంటి రాజీ పడబోమని, ధరణి పేరుతో జరిగిన ప్రతి అక్రమాన్ని వెలికితీస్తామని, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో నిర్వహించిన విధంగానే మిగిలిన జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ , సిఎం ఆర్ వో మందా మకరంద్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంత్, ఉన్నత స్థాయి కమిటీ సభ్యులు స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ డిఐజి సుభాష్, ఎస్‌బి ఎస్‌పీ సింధు శర్మ, సైబర్‌క్రైమ్ డిఎస్పీ ఎ. సంపత్, హోంశాఖ సలహాదారు పి. శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టు

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు అరెస్ట్ చేశారు. వైద్య పరీక్షల నిమిత్తం ఆయనను ఆస్పత్రికి తరలించారు. దీంతో క్యాతనపల్లిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా మంగళవారం ఘర్షణలు చోటుచేసుకున్నాయి. మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌పై బీఆర్ఎస్ కార్యకర్తలు రాళ్లు రువ్వారని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో బాల్క సుమన్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలపై క్యాతనపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో మాజీ ఎమ్మెల్యేను అరెస్ట్ చేసేందుకు పోలీసులు భారీగా తరలివచ్చారు. ఆయన నివాసం చుట్టూ వందలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకుని అరెస్టును అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు, కార్యకర్తల మధ్య తోపులాట, ఉద్రిక్తత నెలకొంది. చివరకు బీఆర్ఎస్ శ్రేణులను చెదరగొట్టిన పోలీసులు సుమన్‌ను అరెస్ట్ చేశారు. క్యాతనపల్లిలో కాంగ్రెస్ అప్రజాస్వామిక, అహంకార చర్యలను అడ్డుకున్నందుకు మాజీ శాసనసభ్యులు, దళిత నాయకుడు బాల్క సుమన్ ను అరెస్టు చేసి నిర్బంధించడాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. క్యాతన్ పల్లిలో బీఆర్ఎస్ పార్టీకి పూర్తి మెజారిటీ వచ్చినా కూడా కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని పరిహసించిన తీరు చూసి యావత్ తెలంగాణ అసహ్యించుకుంటున్నదని అన్నారు. అధికార బలం, పోలీసు బలం, ధన బలంతో చట్టాలను తుంగలో తొక్కడం కాంగ్రెస్ అరాచక వైఖరికి పరాకాష్ట అని దుయ్యబట్టారు. రాష్ట్రమంతా కాంగ్రెస్ మార్కు గూండాగిరి రాజ్యమేలుతున్నది. మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ మురుగు రాజకీయాల వాసన కమ్ముకున్నది. హంగ్ వచ్చిన చోటల్లా ప్రతిపక్ష నాయకులను సంత భేరం చేస్తూ, కిడ్నాపులకు తెగబడుతూ ప్రజా తీర్పును కాలరాస్తున్న తీరుకు నిదర్శనాలు ఎన్నోనని అన్నారు. జనగాంలో దళిత మహిళా కౌన్సిలర్ బీఆర్ఎస్‌కు మద్దతుగా చెయ్యి ఎత్తితే రిటర్నింగ్ ఆఫీసర్ సాక్షిగా కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని సమాజం కళ్లారా చూసిందని వెల్లడించారు. తమ కళ్ళెదుట ఒక దళిత మహిళా నాయకురాలిపై కాంగ్రెస్ నాయకులు దాడికి తెగబడితే అధికారులు, పోలీసులు కళ్లప్పగించి చోద్యం చూశారే తప్ప అడ్డుకోలేదని అన్నారు. ఒక్క క్యాతనపల్లే కాదు తొర్రూరు, జనగాం, ఇబ్రహీంపట్నం, జహీరాబాద్ సహా హంగ్ వచ్చిన ప్రతి చోటా ప్రజా తీర్పును గౌరవించకుండా చైర్మన్ పీఠాలను అడ్డదారుల్లో దక్కించుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో భూములను కబ్జా చేసినట్లే, రాజకీయ పీఠాలను కూడా కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. బాల్క సుమన్ ను భేషరతుగా విడుదల చేయాలని, ప్రజాస్వామిక వాతావరణంలో క్యాతన్ పల్లి చైర్మన్ ఎన్నిక జరిగేలా బాధ్యత వహించాలని ఎన్నికల కమిషన్ ను డిమాండ్ చేశారు.

## రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం

మొదటిపేజీ తరువాయి..

సమావేశాల్లో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్ లతో కలిసి డిప్యూటీ సీఎం ప్రీ బ్జడెట్ సమావేశాలు నిర్వహించారు. మంత్రి అజారుద్దీన్ తో కలిసి మైనార్టీ సంక్షేమ శాఖ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఆలోచించి, నిబద్ధతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి సారించి బ్జడెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. సంక్షేమ శాఖకు సంబంధించి వసతి గృహాలు, గురుకులాల బిల్లులు ఎంత తొందరగా పంపితే అంత తొందరగా క్లియర్ చేస్తామని, వసతి గృహాల భవనాల మరమ్మత్తులు వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్ని వర్గాల విద్యార్థులు ఉమ్మడి కుటుంబం లా కలిసిపోవడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్ కు బయోమెట్రిక్ విధానం లేకపోతే వెంటనే అమలులోకి తీసుకురావాలని వాటిని కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ బిల్డింగ్ ల పైన సోలార్ పవర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో సమావేశమై ఏర్పాటు చేసుకోవాలని కరెంటు భారం లేకుండా చేసుకోవడమే కాదు, సోలార్ ద్వారా ఆదాయం సృష్టించుకోవచ్చని తెలిపారు. వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం కొత్త మెనూ అమల్లోకి తీసుకు వచ్చాం, వసతి గృహాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం వి నేపథ్యంలో జిల్లా అధికారులు, రాష్ట్రస్థాయి అధికారులు వసతి గృహాలను సందర్శించి అన్ని విషయాలను పరిశీలించాలని వీలైతే ఒక రోజు రాత్రి అక్కడే బస చేయాలని గతంలోనే ఆదేశించాం, ఆ పక్రియ ఎంత మేరకు కొనసాగుతుందో సెక్రటరీలు ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా పర్యవేక్షణ జరపాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వసతి గృహాల అధ్యలను క్లియర్ చేస్తున్నామని తెలిపారు. హాస్టల్ బిల్డింగుల మరమ్మతు బిల్లులు ఉంటే వెంటనే పంపాలని వెనువెంటనే క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వరి సాగు పెద్ద ఎత్తున చేయడం, బాయిల్డ్ రైస్ ను తమిళనాడు వంటి రాష్ట్రాలు కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడం నేపథ్యంలో భవిష్యత్తులో రాష్ట్ర రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉన్న నేపథ్యంలో పంట మార్పిడికి అవకాశాలను పరిశీలించాలని నీటిపారుదల శాఖ సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సూచించారు. వరి స్థానంలో పామ్ ఆయిల్, పప్పు ధాన్యాలు సాగు చేస్తూ, పంట నిలువల స్టోరీ ఈ సామర్థ్యాన్ని రాష్ట్రంలో పెంచాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రభుత్వం బీసీ లకు బ్జడెట్ లో ప్రాధాన్యత కల్పిస్తుంది.. బీసీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గ్రీన్ చానెల్ ద్వారా డైట్ / కాస్మోటిక్ ఛార్జీలు విద్యార్థులకు స్కాలర్ షిప్ లు విడుదల చేస్తుందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. గత ప్రభుత్వం గురుకుల పాఠశాలలు అ÷-దదెలు సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉంచేదని ప్రజా పాలన ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు గురుకుల పాఠశాలలు, బీసీ సంక్షేమ హాస్టల్ ప అ÷-దదెలు చెల్లిస్తుంది. ఈసారి బ్జడెట్ లో బీసీ లలో ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి వారి ఆర్థిక వృద్ధి సాధించడానికి ప్రత్యేక పథకాలు ప్రారంభించాలని కోరడం జరిగిందనీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహా లక్ష్మి ద్వారా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా జరుగుతుంది. ప్రభుత్వం మహా లక్ష్మి నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తుంది. మహా లక్ష్మి కి ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో బస్సులు సంఖ్య కూడా గణనీయంగా పెంచడం జరుగుతుంది.

## రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించారు. ఐ.టి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ కమిషనర్ శశాంక, ఐటి శాఖ ప్రత్యేక కార్యదర్శి భవేష్ మిశ్రా ఇతర సీనియర్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ, రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకు వచ్చే సంస్థలకు పూర్తి స్థాయిలో తగు ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేసారు. ఇప్పటికే, రాష్ట్ర ముఖ్యమంత్రి గారు పలు మార్లు డేటా సెంటర్ల ఏర్పాటుపై సమీక్ష సమావేశాలను ఏర్పాటు చేశారని అన్నారు. డేటా కేంద్రాల ఏర్పాటుకు పొరుగు రాష్ట్రాలను మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్ లతో పాటు ఉత్తరప్రదేశ్ లలో ఇస్తున్న రాయితీలపై చర్చించారు. డాటా సెంటర్ల ఏర్పాటుకు 100 శాతం గ్రీన్ ఎనర్జీ సోర్స్ సౌకర్యం, కావాల్సిన విద్యుత్ ను బహిరంగ సేకరణ ద్వారా పొందడం, డెడికేటెడ్ పవర్ సప్లై నెట్వర్క్ ఎస్.జి.ఎస్.టి రీ-ఇంబర్సుమెంట్ తదితర అభ్యర్థనలు డేటా సెంటర్ల ఇన్వెస్టర్లు కోరుతున్నందున, ఈ అంశాలపై అధ్యయనం చేయాలని సి.ఎస్ సూచించారు. ఈ డేటా సెంటర్ల ఏర్పాటుతో రాష్ట్రం లో పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలతో పాటు అనుబంధ రంగాలు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు.

## దేశవ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నిక

మొదటిపేజీ తరువాయి..

కాబోతున్నాయి. ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నది. ఈ మేరకు ఎన్నికల సంఘం షెడ్యూల్ వివరాలను విడుదల చేసింది. తెలంగాణ నుంచి కేఆర్ సురేశ్ రెడ్డి, డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఏప్రిల్ 9వ తేదీన ఆ ఇద్దరి పదవీకాలం ముగియనున్నది. ఇక మహారాష్ట్ర నుంచి అత్యధికంగా ఏడు మంది రాజ్యసభ



ఎంపీలు తమ పదవీకాలాన్ని ఏప్రిల్ 2వ తేదీన పూర్తి చేసుకోనున్నారు. దీంతో ఆ రాష్ట్రానికి చెందిన ఆ ఏడు స్థానాలకు కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. ఒడిశాలో నలుగురు , తమిళనాడులో ఆరుగురు, బెంగాల్‌లో అయిదుగురు, అస్సాంలో ముగ్గురు , బీహార్‌లో అయిదుగురు, చత్తీస్‌ఘడ్, హర్యానాల్లో ఇద్దరేసి, హిమాచల్ ప్రదేశ్‌లో ఒకరి సీటు కోసం ఎన్నికలు నిర్వహించనున్నారు. 37 మంది రాజ్యసభ సభ్యులు ఏప్రిల్‌లో రిటైర్ కానున్నారని, వారి స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఎన్నికల షెడ్యూల్‌కు చెందిన నోటిఫికేషన్ ఫిబ్రవరి 26వ తేదీన రిలీజ్ చేయనున్నారు. మార్చి 5 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. మార్చి 9వ వరకు దరఖాస్తులు విత్‌డ్రా చేసుకోవచ్చు. 16వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు ఓటింగ్ జరుగుతుంది. ఆ రోజే సాయంత్రం 6 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు పక్రియ ఉంటుంది.

## విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

మొదటిపేజీ తరువాయి..

ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ముతోపాటు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొని.. ఐఎన్ఎస్ ప్రయాణించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ,



పరిశోధనా నౌకలు 9 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నారు. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ కొనసాగుతోంది. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నేరుగా వీక్షించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐఎన్ఎస్ సుమేధ నౌకపై రాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం ప్రయాణించారు. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ.. తదితర దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధన నౌకలు 7 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నాయి.

## భారత్‌కు ఇది చరిత్రాత్మక సమయం

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా సుందర్ పిచాయ్ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ కోసం భారత దేశానికి తిరిగి రావడం ఆనందంగా ఉంది. ఎప్పటిలాగే చాలా మంది మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నారు' అంటూ రాసుకొచ్చారు. ఈ సదస్సులో 110కి పైగా దేశాలు, 30 అంతర్జాతీయ సంస్థలు పాల్గొంటున్నాయి. భారతదేశం ఒక గొప్ప సాంకేతిక పరివర్తనకు నాంది పలుకుతోందని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కీలక పాత్ర పోషించనుందని ఆల్ఫాబెట్, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అన్నారు. ప్రస్తుత దశను పరివర్తన సమయంగా ఆయన అభివర్ణించారు. బుధవారం ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "ఇది టెక్నాలజీ, ఆవిష్కరణలు, మరియు ఏఐ విస్తృత వినియోగంతో నడిచే ఒక దశాబ్ద కాలపు మార్పుకు నాందిలా అనిపిస్తోంది" అని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా లబ్ధి పొందేందుకు భారతదేశం ప్రత్యేకమైన స్థితిలో ఉందని, అయితే ఈ అవకాశంతో పాటు గొప్ప బాధ్యత కూడా ఉంటుందని సుందర్ పిచాయ్ నొక్కిచెప్పారు. ఏఐ పరిశోధనలలో బలమైన పెట్టుబడులు పెట్టాలని, దాని వినియోగాన్ని అన్ని రంగాలకు విస్తరించాలని ఆయన సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ఆర్థిక వ్యవస్థలోని ప్రతి విభాగానికి ఏఐ ప్రయోజనాలు చేరేలా పునాది స్థాయి నిర్మాణం జరగాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. గత కొన్నేళ్లుగా భారత్ డిజిటల్ రంగంలో అద్భుతమైన పురోగతి సాధించిందని పిచాయ్ ప్రశంసించారు. "భారతీయ వినియోగదారులు వాయిస్ ఆధారిత, ఇమేజ్ ఆధారిత సెర్చ్‌లను ప్రపంచంలోనే అత్యధికంగా స్వీకరిస్తున్నారు. ఇది దేశ ప్రజలు కొత్త టెక్నాలజీలను ఎంత వేగంగా అందిపుచ్చుకుంటున్నారో చూపిస్తోంది," అని ఆయన తెలిపారు. గూగుల్ ఏఐ టూల్ 'జెమినై'కి భారతదేశం అతిపెద్ద మార్కెట్లలో ఒకటిగా నిలవడం, ఇక్కడి వినియోగదారులలో ఏఐ పట్ల పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబిస్తోందని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా, సుందర్ పిచాయ్ ప్రధాని నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఏఐ రంగంలో భారత్ సాధిస్తున్న పురోగతి, దేశంలోని ప్రతిభావంతులైన విద్యార్థులు, నిపుణులతో గూగుల్ ఎలా కలిసి పనిచేయగలదనే అంశాలపై వారు చర్చించారు. ఈ భేటీపై ప్రధాని మోదీ స్పందిస్తూ, ఏఐ రంగంలో ప్రభుత్వం, గూగుల్ మధ్య సహకారాన్ని మరింతగా పెంచుకునే అవకాశాలపై పిచాయ్‌తో ఫలవంతమైన



చర్చలు జరిపినట్లు తెలిపారు. భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాల్సిన అవసరాన్ని కూడా పిచాయ్ ప్రస్తావించారు. పాఠశాల విద్యార్థులలో చిన్న వయసు నుంచే ఆవిష్కరణ, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో 'అటల్ టింకరింగ్ ల్యాబ్స్'తో కలిసి గూగుల్ పనిచేస్తోందని, తరగతి గదుల్లోకి రోబోటిక్స్, కోడింగ్‌ను తీసుకువెళుతున్నామని వివరించారు. సరైన పెట్టుబడులు, విధానాలు అమలు చేస్తే, భారతదేశ సమగ్ర అభివృద్ధికి, దీర్ఘకాలిక పరివర్తనకు ఏఐ ఒక శక్తివంతమైన సాధనంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**CHANGE OF NAMES**

We, **MUDDASANI SATHYANARANA,** and **MUDDASANI LAKSHMI** father & mother of Service No: 15622560W NK M. Rajashekar presently residing vill: Shantinagar, Post: Adilabad, Dist: Adilabad State: Telangana Pin: 504001 changed our names M. SATYANARAYANA TO **MUDDASANI SATHYANARANA** AND M. LAXMI TO **MUDDASANI LAKSHMI** vide affidavit dt: 17 February 2026 before B. Premsingh advocate and Notary public, Adilabad .

**CHANGE OF NAME**

I, Karri Jyothi D/o. Karri Venkateswara Rao, R/o. 24-297/NR, Rangareddy Nagar, IDPL, Balanagar, Hyderabad - 42. Hereby state that her name in Aadhar card (6102 3207 8788)as Bommi Reddy Jyothi, and her correct name as per her SSC certificate (No: 1516095) issued by Board of Secondary Education, Andhra Pradesh in June'2013 is Karri Jyothi. And need corrections accordingly. Further she will be called as 'Karri Jyothi' for all correspondence.

Sd/-Karri Jyothi
8341067784

## బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ని కలిసిన ఖానాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్



**ఖానాపూర్ ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ లో బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన నలుగురు నూతన కౌన్సిలర్లను అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ మాజీ ముఖ్యమంత్రి బి ఆర్ఎస్ అధినేత కేసిఆర్ ను హైదరాబాద్లో కలిపించారు అధినేత పుట్టినరోజు సందర్భంగా క్యాంపు లో ఉన్న నలుగురు ఖానాపూర్ పట్టణ కౌన్సిలర్లు తాళ్లపల్లి రాజా గంగన్న సోయాబ్ అహ్మద్ మేష రాజు సతీష్ తోడసం ఇందిరా పెద్దాయన కేసీఆర్ ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు ఈ సందర్భంగా కేసీఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు జాన్సన్ నాయక్ తో పాటు కౌన్సిలర్లు తెలిపారు.

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్‌కు ఘనసన్మానం

సన్మానించిన టీఎన్జీవో మంచిర్యాల జిల్లా నాయకులు



**మంచిర్యాల, 18, ఫిబ్రవరి (ప్రజాజ్యోతి) :** టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్‌గా ఎన్నికైన గౌరవ ధరణి మధుకర్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు శ్రీహరి మాట్లాడుతూ, మున్సిపల్ ఉద్యోగులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందించాలని మేయర్ గారిని కోరారు. స్పందించిన మేయర్ ధరణి మధుకర్ మాట్లాడుతూ, కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌ను సమగ్రంగా అభివృద్ధి చేస్తానని, ఇందుకు ఉద్యోగుల సహకారం అత్యంత అవసరమని తెలిపారు. ఉద్యోగులకు ఏవైనా సమస్యలు ఎదురైతే తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా పక్షాన మేయర్ ధరణి మధుకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాంకుమార్, తిరుపతి, అంజయ్య, కేజియా రాణి, పద్మలత, నరేందర్, శ్రీధర్ రాజు, సంయుక్త కార్యదర్శులు సునీత, ప్రభు, సురేందర్, రోశయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్, పబ్లిసిటీ సెక్రటరీ యూసుఫ్, స్పోర్ట్స్ సెక్రటరీ అనురాగ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్ ప్రశాంత్, లక్షెటిపేట యూనిట్ అధ్యక్షులు గొల్ల శ్రీనివాస్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్, చెన్నూరు యూనిట్ అధ్యక్షులు అభిషేక్, కన్నెపల్లి యూనిట్ అధ్యక్షులు పద్మనాభం, జిల్లా కార్యవర్గ సభ్యులు పద్మజ, రాజేందర్, కుమార్, మోసిన్, ప్రణవానందు, సరిత తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ మధుకర్, కార్పొరేటర్లకు అయ్యప్ప భక్తుల ఘన సన్మానం

- నస్పూర్ కాలనీలో అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి కృషి చేస్తామని
- మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్







**మంచిర్యాల/ నస్పూర్, 18, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ ధర్ని మధుకర్‌తో పాటు నస్పూర్ ఏరియా కార్పొరేటర్లను బుధవారం శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్లో నస్పూర్, శ్రీరాంపూర్ అయ్యప్ప సేవా సమితుల ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ శ్రీ అయ్యప్ప సేవా సమితి గౌరవ అధ్యక్షుడు పేరం రమేష్, అధ్యక్షుడు గోలి వజ్రవేళు, ప్రధాన కార్యదర్శి మారిశెట్టి కుమారస్వామి, శ్రీరాంపూర్ కాలనీ అయ్యప్ప సేవా సన్నిదానం అధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వంగ శివ, ఉపాధ్యక్షుడు సుంకెనపెల్లి రాజేందర్‌లు పాల్గొని మేయర్ ధర్ని మధుకర్‌తో పాటు కార్పొరేటర్లను శాలువాలతో సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. అదేవిధంగా కార్పొరేటర్లు అగలూటి రాణి రాజు, రాచకొండ గోపాల్రావు, బొడ్డు స్వప్న తిరుపతి, ఇరుగదిండ్ల రవిందర్, ఎంబడి కుమారస్వామి, మర్రి శ్రీలత రాజమౌళి, తోట రజిత శ్రీనివాస్‌లను కూడా శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ, కార్తీక మాసంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం, పడిపూజ చేయించిన ఫలితంగానే తనకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు మేయర్ అవకాశం కల్పించారన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కాలనీ షిర్కే అయ్యప్ప సన్నిదానం ఆవరణలో ఎమ్మెల్యే సహకారంతో అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. నస్పూర్ వంటి విస్తృత ప్రాంతంలో అయ్యప్ప దేవాలయం నిర్మాణ బాధ్యత భక్తులపై ఉందని, తాను కూడా భాగస్వామిగా నిలుస్తానని చెప్పారు. అధ్యాత్మిక జీవితం మనిషిలో మంచి మార్పు, సేవాభావం, క్రమశిక్షణను పెంపొందిస్తుందని పేర్కొన్న మేయర్, కార్పొరేషన్ అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ శ్రీ అయ్యప్ప సేవా సమితి ఉపాధ్యక్షుడు మర్రి మొగిళి, కార్యదర్శి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి సాంబశివ, కోశాధికారి రాజేందర్, సభ్యులు ప్రణయ్, సురేష్‌రెడ్డి, సంతోష్ నాయక్, భూపతి అశోక్, గడ్డం చంద్రయ్య, డాక్టర్ రాజేష్, జితేందర్‌రెడ్డి, కార్తీక్, అంకూస్, నగేష్, శేఖర్, సూరి, కమలాకర్, రాము, మహేష్, సురేష్, చందు తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీరాంపూర్ కాలనీ అయ్యప్ప సేవా సన్నిదానం ప్రధాన కార్యదర్శి భాస్కర్ల రాజేశం, కార్యదర్శి రాజశ్రీ మధు, ఉపాధ్యక్షుడు పడాల లింగయ్య, రంజిత్ హాజరయ్యారు.

## ఖానాపూర్ పట్టణ ప్రజల ఆకాంక్ష బిఆర్ఎస్ నేత
# జాన్సన్ నాయక్ బిజెపితో పొత్తుకు కలిసిరావాలి

- బిజెపితోనే ఖానాపూర్ పట్టణ అభివృద్ధి సాధ్యం
- బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కలిసి అభివృద్ధి చేద్దాం
- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీనివాస్





**ఖానాపూర్ ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ రెండోసారి కోరం లేక వాయిదా పడటంతో బిఆర్ఎస్ బిజెపి పార్టీలు కలిసిపోయే దిశలో అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది అయితే మాకు మీరు మీకు మేము ఒకరికొకరు నువ్వు నేను అంటూ డ్యూయెట్ల కలిసిపోనున్నారా? ఇది సాధ్యమేనా మున్సిపల్ పట్టణ ప్రజలు ఒకింత ఆనందం ఒకింత ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఖానాపూర్ ప్రజల ఆకాంక్ష మేరకు టిఆర్ఎస్ అసెంబ్లీ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్ బిజెపి పార్టీతో పొత్తుకు రావాలని బంపర్ ఆఫర్ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీనివాస్ బి ఆర్ఎస్ పార్టీకి ఇచ్చారు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిరస్కరించారని కేంద్రం సహకారంతో ఖానాపూర్ ప్రజల చిరకాల కోరిక ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఉపాధి హామీ పథకాన్ని సాధించబోతున్నామని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీనివాస్ బుధవారం విలేకరుల సమావేశంలో అన్నారు. మున్సిపల్ ఎన్నికల పొత్తులో భాగంగా ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ పదవి బిజెపి ఇచ్చి, వైస్ ఛైర్మన్, 4 కో. ఆప్షన్ లు బిఆర్ఎస్ తీసుకోవాలని లేదా బిజెపికి వైస్ ఛైర్మన్, 4 కో. ఆప్షన్ లు ఇవ్వడానికి సిద్ధమని తెలిపారు. ఖానాపూర్ జేఏసీ నేతృత్వంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కలిసి అభివృద్ధి చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లా రవిందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మదిరశ్రీనివాస్, మండల అధక్షులు పుప్పాల ఉపేందర్ జిల్లా మిడియా కన్వీనర్ బుర్ర రమేష్, నాయకులు కంతి అంబాద్రి, ఎనుగందుల నారాయణ, రాపెల్లి రాజు యాదవ్, కుడిమెత సీతారాం తిరుమలేష్, రతన్, శేఖర్, అజయ్ . బుచ్చి మల్లు, ప్రభాకర్, రవిందర్, తదితరులు పాల్గోన్నారు.

# తిర్యాణి కాంగ్రెస్‌లో సంక్షోభ సంకేతాలు

- నేత అనిల్ గౌడ్ సస్పెన్షన్‌తో కేడర్ ఆగ్రహం
- ప్రజాప్రతినిధుల రాజీనామాలకు సిద్ధం?



**తిర్యాణి ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి) :** మండల కాంగ్రెస్‌లో అసంతృప్తి అలలు ఎగసిపడుతున్నాయి. కీలక నాయకుడు అనిల్ గౌడ్‌ను సస్పెండ్ చేసిన పార్టీ నిర్ణయం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గ్రామ పంచాయతీ స్థాయి శ్రేణులలో ఎప్పటి నుంచీ ఆయనకు ఉన్న బలమైన నెట్‌వర్క్ కారణంగా కేడర్ అంతటా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలతో కాంగ్రెస్ స్థానిక బలం క్షీణించే పరిస్థితి కనిపిస్తోంది. సస్పెన్షన్ ప్రకటించగానే గ్రామ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తలలో మాట–మాంత్రికాలు మొదలయ్యాయి. మండలంలో గ్రామస్థాయి నుంచి యువజన విభాగాల వరకు ఆయనకు ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా ఈ నిర్ణయం ప్రాంతీయ కేడర్‌లో ఆగ్రహం రేపింది. సస్పెన్షన్ నిర్ణయం వెలువడిన వెంటనే గ్రామ పంచాయతీ స్థాయిలో కాంగ్రెస్ కేడర్ సమీకరణాలు కదిలిపోయాయి. అనిల్ గౌడ్‌కు గట్టి మద్దతుదారులుగా చెప్పబడే సుమారు 17 మంది స్థానిక ప్రజాప్రతినిధులు – సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ సభ్యులు -- ఒకే దారిలో తమ భవిష్యత్ రాజకీయ నిర్ణయాలను ఆలోచించడం ప్రారంభించినట్లు సమాచారం. వీరిలో కొందరు ఇప్పటికే రాజీనామా పత్రాలను సిద్ధం చేసి, సరైన సమయం చూసి సమర్పించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక కార్యకర్తల స్థాయిలో అసంతృప్తి మరింత తీవ్రమైనట్లు తెలుస్తోంది. గ్రామాలలో చిన్న చిన్న సమూహాలుగా జరిగిన చర్చల్లో ఎక్కువ మంది కాంగ్రెస్‌పై నిరాశ వ్యక్తం చేస్తుండటం గమనార్హం. పాదయాత్రలు, డోర్‌టూ–డోర్ ప్రచారాల్లో సుదీర్ఘకాలంగా శ్రమించిన కేడర్, తమ నేతకు జరిగిన వ్యవహారశైలిని అవమానకరంగా భావిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పరిణామాల్లో కీలకమైనది అనిల్ గౌడ్ నిర్వహించే భారీ భేటీ. మండల కేంద్రంలో జరిగే ఈ సమావేశానికి పెద్దఎత్తున కార్యకర్తలు హాజరు కానున్నారు. ముక్కు సూటిగా మాట్లాడే నేతగా పేరున్న అనిల్ గౌడ్, పార్టీ చర్యలపై తన ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. సమావేశంలో కేడర్ మాత్రం ఏకగ్రీవంగా "మన నేతకు అన్యాయం జరిగింద'ని వాదిస్తూ, బలమైన నిర్ణయం తీసుకోవాలని ఒత్తిడి చేసినట్లు సమాచారం. త్వరలోనే అనిల్ గౌడ్ తన తదుపరి కార్యాచరణను ప్రకటించనున్నారు. ఆయన నిర్ణయం తిర్యాణి రాజకీయ సమీకరణాలనే కాదు, సమీప మండలాల కాంగ్రెస్ బలం మీద కూడా ప్రభావం చూపే అవకాశం సైతం ఉంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వచ్చిన ఊపు ఇక్కడే తగ్గిపోనుందేమో అన్న ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం తిర్యాణి మండలంలో కాంగ్రెస్ పరిస్థితి స్పష్టత కోల్పోయింది. నాయకత్వ సంక్షోభం, కేడర్ అసంతృప్తి, ప్రజాప్రతినిధుల రాజీనామా బెదిరింపులు---అందరు కలిసి పార్టీ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా నిలబెట్టాయి. అనిల్ గౌడ్ ప్రకటనతో ఈ సంక్షోభం కొత్త దిశలో మలుపు తిరిగే అవకాశం ఉంది.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉంచాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.అనిత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ



**మంచిర్యాల, 18, ఫిబ్రవరి (ప్రజాజ్యోతి) :** జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఈరోజు తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో భాగంగా ముద్రించిన డైరీలు, పోస్టర్లను ఆమె విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సంచాలకులు విశ్వేశ్వర్ రెడ్డి, సిహెచ్‌వోలు నామ్దేవ్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, లింగారెడ్డి, శ్రీనివాస్, కాంతారావు, పద్మ, సుమన్‌లతో పాటు జిల్లాలోని గెజిటెడ్ అధికారులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్. అనిత మాట్లాడుతూ, జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అమలు చేస్తున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను మరింత పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా వైద్యులు, వైద్య సిబ్బంది విధుల్లో సమయపాలన పాటించాలని కోరారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయడం, ప్రైవేట్ ఆసుపత్రుల్లో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్‌ను సక్రమంగా అమలు చేయడం అవసరమని తెలిపారు. లింగ నిర్ధారణ, భ్రూణహత్యల నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో జిల్లాను ముందంజలో నిలిపేందుకు వైద్యులు, వైద్య సిబ్బంది, గెజిటెడ్ అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# అమెరికాతో ట్రేడ్ డీల్‌ను వెంటనే రద్దు చేయాలి

సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్



**మంచిర్యాల, 18, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి):** అమెరికాతో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసుకుంటున్న ట్రేడ్ డీల్ (వ్యాపార ఒప్పందం) దేశ ప్రయోజనాలకు తీవ్రంగా హానికరమని, ఈ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. బుధవారం సింగరేణి గని కార్మిక సంఘం కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడారు. చమురు దిగుమతులు, వ్యవసాయ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తుల దిగుమతులు పెరగడం వల్ల దేశ రైతాంగానికి, సామాన్య ప్రజలకు ధరల భారం పెరుగుతుందని, ఇది పూర్తిగా నష్టకరమని వారు పేర్కొన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచవ్యాప్తంగా తన ఆధిపత్య విధానాలను అమలు చేస్తోందని, వర్ధమాన దేశాలపై యుద్ధాలు, ఆంక్షలు, అంతర్యుద్ధాలకు ప్రేరేపించడం వంటి చర్యల ద్వారా ఖనిజ సంపదను దోచుకునే ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. వెనిజులా ఉదాహరణగా చూపుతూ, అక్కడి చమురు నిల్వలపై అమెరికా పెత్తనం కొనసాగుతోందని అన్నారు. రష్యా నుంచి చౌకగా చమురు కొనుగోలు చేస్తున్న భారతదేశంపై ఆంక్షలు విధించడం, ఎగుమతులపై 50--100 శాతం వరకు శుంకాలు విధించడం, ఇతర దేశాల నుంచి దిగుమతులను అడ్డుకోవడం ద్వారా మన దేశ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీస్తోందని ఆరోపించారు. ఇదివరకు అమెరికాకు లొంగబోమని చెప్పిన మోడీ ప్రభుత్వం అకస్మాత్తుగా ట్రేడ్ డీల్‌కు అంగీకరించడం ప్రజలను పక్కదారి పట్టించే చర్యగా తెలిపారు. "మాటల్లో దేశభక్తి, చేతల్లో బానిసత్వం" అంటూ దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టిన ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. అమెరికా అగ్రరాజ్యంతో చేసుకున్న వ్యాపార ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని వారు ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టి.మని రామ్ సింగ్ (కన్వీనర్, సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక), ఎండి చాంద్ పాషా (టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), ఎ.మహేందర్ (టిఎస్‌యుఎస్), నీరటి రాజన్న (టి ఎస్ యు ఐ), గోకర్ల శంకర్, రాజ్ కుమార్, ఎన్నం శంకర్, గైని తిరుపతి, పుల్లూరి పోశం తదితరులు పాల్గొన్నారు.

## పేదలకి స్వంత ఇల్లు కల నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యం : కౌన్సిలర్ అబ్దుల్లా

**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 18 ప్రజాజ్యోతి :** ఆసిఫాబాద్ పట్టణ కేంద్రంలోని 15వ వార్డు పరిధిలోని రాహేమత్ నగర్ కాలనీలోని వార్డ్ చీశీ–17 ప్రాంతంలో బుధవారం కౌన్సిలర్ అబ్దుల్లా ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నివాస లబ్ధిదారులను పరామర్శించారు. కౌన్సిలర్ అబ్దుల్లా మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేదవాడికి స్వంత గృహాన్ని కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడుతూ, నిర్మాణాల గుణాత్మకత మరియు



అందుతున్న సౌకర్యాలను వివరంగా తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్న సూచనలతో పాటు, పనులలో జాప్యం లేకుండా కట్టుబడి ఉండాలని అధికారులు, కార్మికులకు సూచించారు. ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైన సందర్భంలో వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, వాటిని తక్షణమే పరిష్కరించే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అసద్, తన్వీర్, అమానుల్లా, తాజ్, వసీం, ఎండీ పాషా, సాఫ్ఫన్, గౌస్ పాషా సహా అనేక పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోడల పంపు గ్రామపంచాయతీ ముగ్గురి వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం



**ఖానాపూర్ ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని గోడల పంపు గ్రామ పంచాయతీకి చెందిన ముగ్గురు వార్డు సభ్యులు అనివార్య కారణాలవల్ల ప్రమాణ స్వీకారం గావించలేదు పంచాయతీ కార్యాలయంలో మండల పరిషత్ అధికారి చిక్యాల రత్నాకర్ రావు సర్పంచ్ ఉప సర్పంచ్ అధ్యక్షతన అనివార్యంగా నిలిచిపోయిన 2 వార్డు సభ్యులు శ్రీమతి చిలుముల రాజకళ 3వార్డ్ సభ్యులు కట్లపోషన్న, 4 వార్డు సభ్యులు చిలుముల రాజకుమార్ లు ప్రమాణ స్వీకారం బుధవారం జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు నిర్వహించామని చిక్కయాల రత్నాకర్ రావు మండల పంచాయతీ అధికారి తెలిపారు. సర్పంచ్ పంబాల నాగవ్వ ఉప సర్పంచ్ కట్ల మల్లేష్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కలిసిపోయేందుకు మేం రెడీ చైర్మన్ పదవి మాకు ఇవ్వండి

బిజెపి ఆఫర్కు స్పందించిన బిఆర్ఎస్ నేతలు



**ఖానాపూర్ ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీ అధికార కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపిలకు సమానంగా 12 వార్డులో తలా నాలుగు రావడంతో సమన్వయం లేక రెండుసార్లు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎన్నికలు వాయిదా పడ్డాయి దీంతో బిజెపి టీఆర్ఎస్ లు పొత్తులు కలిసి అధికార కాంగ్రెస్కు చెక్ పెట్టేందుకు ప్రయత్నాలు చేసినా దరిమిలా బుధవారం బిజెపి పార్టీ పెట్టిన ప్రెస్ మీట్‌కు బిఆర్ఎస్ స్పందించింది. ఖానాపూర్ పట్టణ అభివృద్ధికి కలిసి పనిచేసేందుకు కలిసుందాం రా అంటు బిజెపి బంపర్ ఆఫర్ ను స్వాగతించారు. బిఆర్ఎస్ నాయకులు స్పందిస్తూ బుధవారంఅ పార్టీ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వెల్లడించారు బిజెపి పార్టీ ప్రకటించినట్లు చైర్మన్ పదవి తమ కౌన్సిలర్ తాళ్లపల్లి రాజ గంగన్నకు కేటాయించి వైస్ చైర్మన్ తో పాటు నాలుగు కోఆప్షన్ సభ్యులను తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త మాజీ జెడ్పిటిసి రాథోడ్ రాము నాయక్ అన్నారు ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని ఆఫర్ ఇచ్చిన బిజెపి పార్టీ దీన్ని అమలు చేయాలని బిఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ సమావేశంలో మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వాల్సింగ్ నాయకులు కారింగుల సుమన్ జహీర్ ఖాన్ సందదరాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## 51వ డివిజన్ కార్పొరేటర్‌కు ఘన సన్మానం



**మంచిర్యాల, 18, ఫిబ్రవరి (ప్రజాజ్యోతి) :** సామాజిక ఉద్యమ కారులు, సేవా నిరతులు, 51వ డివిజన్ అభివృద్ధినే ధ్యేయంగా ప్రజల ఆదరణతో అత్యధిక మెజారిటీతో విజ యం సాధించిన 51వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులు శ్రీమతి నీలి స్వప్న -సోము శ్రీనివాస్ గార్లను తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సంస్థల అధ్యక్షులు, బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడిన వారు, ప్రజల ఆశీస్సులతో కార్పొరేటర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి నీలి స్వప్న–సోము శ్రీనివాస్ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారికి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరై కార్పొరేటర్ దంపతులకు అభినందనలు తెలిపారు.

## జానక్కపూర్ వార్డు అభివృద్ధికి కట్టుబడి కౌన్సిలర్ జాడి వినోద్

- తాగునీరు, డ్రైనేజ్, రహదారులు, వీధి దీపాల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు
- ప్రజలకు అసౌకర్యం లేకుండా శాశ్వత పరిష్కారం లక్ష్యం



**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 18 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ పట్టణం లోని జానక్కపూర్ తొలి వార్డులోని ప్రాథమిక సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించడానికి కౌన్సిలర్ జాడి వినోద్ చురుకుగా ముందడుగు వేశారు. తాగునీరు, డ్రైనేజ్, రహదారుల దుస్థితి, వీధి దీపాల లోపాలు వంటి అంశాలను తన దృష్టికి తీసుకొచ్చిన ఆయన, త్వరలో సంబంధిత త్వరలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, శాశ్వత పరిష్కారం తీసుకుంటానని తెలిపారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు చేపడుతున్నట్లు, అవసరమైన ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు ఇప్పటికే పంపించారన్నారు. కౌన్సిలర్, వార్డు ప్రజలను సమస్యలను నేరుగా తెలియజేయాలని, అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని పిలుపునిచ్చారు. స్థానికులు ఈ చర్యలపై కౌన్సిలర్‌ను అభినందించారు.

## శివరాం తండాలో నూతన డిటిఆర్‌ను ప్రారంభించిన సర్పంచ్ భూక్య సమ్మయ్య శ్రీదేవి



**రాయపర్తి ఫిబ్రవరి 18 ప్రజాజ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండలం,బాలు నాయక్ తండా గ్రామపంచాయతీ లోని శివరాం తండాలోవిద్యుత్ అధికారులతో కలిసి కొత్త డిటిఆర్ ను ప్రారంభించిన బాలు నాయక్ తండా గ్రామ సర్పంచ్ భూక్యా సమ్మయ్య శ్రీదేవి.ఈ కార్యక్రమంలోగ్రామ ఉపసర్పంచ్ వెంకటేష్,వార్డు మెంబర్ గుగులోతు యాకుబ్,సురేందర్ భూక్యయాకూబ్,రమేష్,సోమ్లా,వెంకటేష్ మారియు తండావాసులు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా సహచర పాత్రికేయ మిత్రుడి కుమార్తె జన్మదిన వేడుకలు

**– భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి**



**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 18 ప్రజాజ్యోతి :** ఏటూర్ నాగారం మండల కేంద్రంలో బుధవారం లక్ష్మీనారాయణ కళ్యాణ మండపంలో ఘనంగా సహచర పాత్రికేయ మిత్రుడు పర్వతాల రమేష్ ఝాన్సీ రాణి కుమార్తె జన్మదిన వేడుకలు. ఘనంగా నిర్వహించారు. స్థానికంగా ప్రసిద్ధి చెందిన పాత్రికేయ మిత్రుడు కుమార్తె తొలి జన్మదిన వేడుకలు ఆత్మీయ వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సహచర పాత్రికేయులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారికి ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఏటూర్ నాగారం ప్రెస్ క్లబ్. టియుడబ్ల్యూ జే.ఐజేయు జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ప్రత్యేకంగా పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఆమె ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కుటుంబానికి తమ సంఘం తరఫున అభినందనలు తెలిపారు. కేక్ కట్ కార్యక్రమంతో వేడుకలు ప్రారంభమై, సాంస్కృతిక కార్యక్రమాలు, స్నేహపూర్వక సమావేశంతో ముగిశాయి. మొత్తం కార్యక్రమం ఆనందోత్సాహాల నడుమ సాగింది. తోటి పాత్రికేయ మిత్రుడి కుటుంబానికి యూనియన్ నాయకులు అండగా ఉంటామని తెలిపారు. ఈ వేడుకలు సహచరుల మధ్య స్నేహబంధాన్ని మరింత బలపరిచాయి. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గంపల శివకుమార్. ఏటూర్ నాగారం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆలువాల శ్రీనివాస్. సీనియర్ పాత్రికేయులు వసంత రమేష్. పాత్రికేయులు జూపాక కృష్ణ. కుదురుపాక రాజేష్. ప్రవీణ్. తిరుమల రావు. రాజ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## సనాతన హిందూ సమితి ఆధ్వర్యంలో గోశాలలో పశుదానా అందజేత



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి) :** సనాతన హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం పర్వతగిరిలో గల గోశాలలో ఉన్న గోవులకు 2 నెలలకు సరిపడా సుమారు రెండు క్వింటాళ్ల పశు దానా అందజేశారు. మొక్కజొన్న, పెసరు, కందిపిండి, దాణా వంటి పశుగ్రాసాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు మాట్లాడుతూ గోమాతల సంరక్షణకు సమాజం నుండి ఇలాంటి సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. పెరుగుతున్న ఖర్చుల కారణంగా గోశాల నిర్వహణ సవాళ్లను ఎదుర్కొంటోందని, దాతల సహకారం వల్ల గోమాతలకు తగిన ఆహారం అందించగలుగుతున్నామని తెలిపారు. అనంతరం సనాతన హిందూ సేవా సమితి వ్యవస్థాపకుడు తాళ్ళపల్లి నగేష్ మాట్లాడుతూ గోసేవకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని, ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. గోమాతల సంరక్షణ ద్వారా పర్యావరణ పరిరక్షణకు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం గోసేవకు ప్రజల్లో మరింత అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, సలహాదారు ప్రతాపగిరి గణేష్, గ్రూప్ సభ్యులు గంగిడి ధర్మారెడ్డి, బైరిశెట్టి కార్తీక్, పేర్న భరత్, గూడెల్లి రంజిత్, జంగా రాకేష్, గూడెల్లి ప్రభాకర్, కొప్పు రవి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేట్ మీట్‌లో వరంగల్ పోలీసులకు రజత పతకం



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ లో జరుగుతున్న నాల్గవ తెలంగాణ స్టేట్ పోలీస్ మీట్‌లో హాకీ క్రీడలో పాల్గొన్న వరంగల్ కమిషనరేట్ పోలీస్ జట్టు విశిష్ట ప్రదర్శన కనబరిచి రెండవ స్థానం (రజత పతకం) సాధించింది. ఇంతజార్గంజ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం.ఏ షకూర్ నాయకత్వంలో జట్టు క్రీడాస్ఫూర్తితో, సమన్వయంతో ఆడుతూ ఫైనల్ వరకు చేరి రన్నరప్‌గా నిలిచింది. ఈ పోటీలలో మొదటి స్థానం (స్వర్ణ పతకం) హైదరాబాద్ జట్టు కైవసం చేసుకుంది. ఈ విజయం వరంగల్ కమిషనరేట్ పోలీసుల క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం మరియు జట్టు భావాన్ని ప్రతిబింబిస్తుంది.

## నీటి ఎద్దటి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

**– ఎంపీడీఓ సుశాంత్**



**మహాముత్తారం, ఫిబ్రవరి 18 ప్రజాజ్యోతి :** రానున్న వేసవి కాలంలో ప్రజలకు నీటి ఎద్దటి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ సుశాంత్ అన్నారు. బుధవారం పోలారంలో నూతనంగా నిర్మించబడుతున్న గ్రామపంచాయితీ భవనాన్ని పరిశీలించారు. రానున్న ఎండాకాలం దృష్టిలో ఉంచుకుని ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని పాలక వర్గానికి సూచించారు.తమ గ్రామానికి వచ్చిన ఎంపీడీఓ సుశాంత్‌ను పాలక వర్గం శాలువాతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబాల రాజబాబు కార్యదర్శి సంపత్ వార్డు సభ్యులు ఏనుగు మౌనిక రాజేందర్ వేల్పుల రాజేశ్వరి సంతోష్ పాల్గొన్నారు.

## ఆహార నాణ్యత ప్రమాణాలపై

# తనిఖీలు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హనుమకొండ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హోటల్స్, రెస్టారెంట్లు, ఫుడ్ కోర్టులు, హాస్టల్స్‌పై ఆహార నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేసేలా సంయుక్త తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి తదితరులతో కలిసి కలెక్టర్ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఫుడ్ సేఫ్టీ, మున్సిపల్, వైద్య ఆరోగ్య, పౌర సరఫరాలు, జిల్లా పంచాయతీ, మిషన్ భగీరథ, విద్యా శాఖల అధికారులు పాల్గొన్నారు.సమావేశంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బ్రహ్మజీ జిల్లాలో ఇప్పటివరకు నిర్వహించిన తనిఖీలు, జారీ చేసిన లైసెన్సులు, తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికను సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని హోటల్స్, రెస్టారెంట్లు, ఫుడ్ కోర్టులు, హాస్టల్స్‌పై ఫుడ్ సేఫ్టీ మరియు మున్సిపల్ అధికారుల సంయుక్త బృందాలతో వారానికి కనీసం మూడు రోజులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి వారాంతంలో తనిఖీల వివరాలతో సమగ్ర నివేదిక సమర్పించాలని పేర్కొన్నారు. ఆహార పదార్థాల నాణ్యత ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనేది క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ట్రేడ్ లైసెన్సులు,ఎఫ్ ఎస్ ఎ ఐ లైసెన్సులు చెల్లుబాటు అయ్యేలా ఉన్నాయా లేదా అనేది తనిఖీ చేయాలని అన్నారు.హోటల్స్, హాస్టల్స్‌లో ఉపయోగించే తాగునీరు, ఆర్ఓ వాటర్ ప్లాంట్ల పనితీరును తరచుగా తనిఖీ చేయాలని, అవసరమైతే నీటి నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపించాలని సూచించారు. ఆహార పదార్థాలతో పాటు వంటగదులు, నిల్వ గదులు, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.ఆహార పదార్థాలు విక్రయించే స్ట్రీట్ వెండర్లు తప్పనిసరిగా అనుమతులు, లైసెన్సులు పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా హోటల్స్, తినుబండార కేంద్రాలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని, అవసరమైతే ఆహార నమూనాలను పరీక్షలకు పంపాలని ఆదేశించారు.

ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఆహార నాణ్యతపై రాజీ ఉండకూడదని, నిబంధనలు పాటించని యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, డీఈవో గిరిరాజ్ గౌడ్, డిసిఎస్ఓ వాజిద్ అలీ, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు

# సేవా దృక్పథంతో పని చేయాలి

**మండల విద్యాశాఖ అధికారి కొయ్యాడ మల్లయ్య**




**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి :** ఏటూరు నాగారంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ 30 మంది పిల్లలు ఎంపికయ్యారు, వారికి కౌశల్ గైడ్స్ నూతన దుస్తులను స్కౌట్.అండ్ గైడ్స్ జిల్లా కోఆర్డినేటర్ గోనె రవీందర్ ఆధ్వర్యంలో ఏటూర్ నాగారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని ఎంపికైన విద్యార్థిని.విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మల్లయ్య మాట్లాడుతూ స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు సేవా దృక్పథంతో పనిచేయాలని కోరారు. ఆపదలో ఉన్న వారికి చేయి అందించి ఆదుకోవాలని. దేశ రక్షణ దేశభక్తి పెంచుకోవాలన్నారు. స్కౌట్.అండ్ గైడ్స్ జిల్లా కోఆర్డినేటర్ గోనె రవీందర్ మాట్లాడుతూ. భారతదేశంలో యువతలో క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తి పెంపొందించేందుకు పనిచేసే ప్రముఖ సంస్థ. స్కౌట్. అండ్ గైడ్స్ అన్నారు. "నా గౌరవంతో నేను దేవుడికి, నా దేశానికి నా కర్తవ్యాన్ని నిర్వర్తిస్తాను. స్కౌట్ & గైడ్స్ చట్టాన్ని పాటిస్తాను. ప్రతి రోజు కనీసం ఒక మంచి పని చేస్తాను. అంటూ ప్రతి ఒక్కరూ ప్రార్థించాలి అన్నారు. నమ్మకస్తుడు. విధేయుడు. సహాయకుడు. స్నేహపూర్వకుడు. వినయశీలి.ప్రకృతి, జంతువులను ప్రేమించేవాడు. క్రమశిక్షణ కలవాడు.ధైర్యవంతుడు. మితవ్యయుడు శుభ్రత పాటించేవాడు యూనిఫాం నియమాలు పూర్తి యూనిఫాం ధరించడం తప్పనిసరి స్కార్ఫ్, బ్యాడ్జ్, బెల్ట్, క్యాప్ నిబంధనల ప్రకారం ఉండాలి. శుభ్రత, క్రమబద్ధత పాటించాలి తెలిపారు. సేవ విధానం సామాజిక సేవ. గ్రామాలలో శుభ్రత కార్యక్రమాలు, చెట్ల నాటకం పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ నిషేధ ప్రచారం విపత్తు సమయంలో సహాయం.వరదలు, అగ్ని ప్రమాదాల్లో సహాయక చర్యలు రక్తదానం శిబిరాలు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు జాతీయ పండుగలు నిర్వహణలో సహకారం అందించడం జరుగుతుంది అన్నారు. లక్ష్యం యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం పెంచడం శారీరక, మానసిక అభివృద్ధి కల్పించడం. జరుగుతుంది అన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు

# అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి







**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి) :** లక్ష్మీనరసింహస్వామి జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కొడవటంచలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ తో కలిసి ఏర్పాట్లు పై పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 18 నుండి 21 వరకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ అలాగే ఈనెల 26 నుండి మార్చి 5వ తేదీ వరకు జాతర బ్రహ్మోత్సవాలు నిర్వహణ జరుగుతుందని తెలిపారు. జాతర, బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.ఈనెల 21వ తేదీన త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారితో పాటు శాసన సభ స్పీకర్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు ఇతర వీఐపీలు స్వామి వారి దర్శనార్థం కొడవటంచ రానున్నారని అన్నారు. వీఐపీలు, ఇతర ప్రైవేట్ వాహనాల పార్కింగ్ కోసం పార్కింగ్ స్థలాలను గుర్తించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కొడవటంచ ఆలయం పునర్నిర్మాణం విగ్రహ పునః ప్రతిష్ఠ, జాతర బ్రహ్మోత్సవాలు సందర్భంగా అధికారులు అంకిత భావంతో విధులు నిర్వహించాలని తెలిపారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి జాతరను విజయవంతం చేయాలని స్పష్టం చేశారు. ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ జాతర బ్రహ్మోత్సవాలు, పునః ప్రతిష్ఠ కార్యక్రమాలకు పటిష్ఠ బందోబస్త్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వీఐపీల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తామని జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బంధులు తలెత్తకుండా పోలీసు శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అనంతరం మేళ తాళాలతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ పునర్నిర్మాణం జరిపిన ఆలయం వద్ద గుమ్మడికాయ కొట్టి పూజా కార్యక్రమం నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉషా దయాకర్ రావు జన్మదిన వేడుకలు



**రాయపర్తి ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల బీ ఆర్ ఎస్ మండల పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం

ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ -ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు జన్మదినం సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఉషమ్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినరాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్. మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు , గజావెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, పెద్దగోని జీవన్, ఐత రవి, ఐత జంపి, ఎండీ యకూబ్, గారే విష్ణు, ఐత సతీష్, సర్వన్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేతలకు 30శాతం వేతన పెంపు నిర్ణయం హర్షనీయం

**– పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్**



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు 30శాతం వేతనం పెంచుతూ నిర్ణయం తీసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి, తెలంగాణ పోపా (పద్మశాలి ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్)అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని చేనేత కార్మికులకు 30 శాతం వేతన పెంపు ప్రకటించడాన్ని చేనేత వర్గాలు హర్షంతో స్వాగతించాయి. పెరుగుతున్న జీవన వ్యయాలు, ముడిసరుకు ధరల భారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న చేనేత కార్మికులకు ఈ నిర్ణయం ఊరట కలిగిస్తుందని వారు పేర్కొన్నారు. వేలాది కుటుంబాలు ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయి. ఇటీవలి కాలంలో మార్కెట్ పోటీ, యాంత్రీకరణ ప్రభావం, తక్కువ ఆదాయం వంటి సమస్యలతో చేనేత రంగం కుదేలవుతున్న వేళ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కార్మికుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. వేతన పెంపుతో పాటు ముడిసరుకు సబ్సిడీలు, మార్కెటింగ్ సదుపాయాలు, నేరుగా విక్రయ వేదికలు కల్పిస్తే చేనేత రంగం మరింత బలోపేతం అవుతుందని శామంతుల శ్రీనివాస్ కోరారు

## సామాజిక భాషా శాస్త్రాల ఆధ్వర్యంలో క్విజ్ పోటీల నిర్వహణ




**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 18 ప్రజాజ్యోతి :** ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సామాజిక భాషా శాస్త్రాల ఆధ్వర్యంలో విద్యార్థులకు "మహనీయుల జీవిత చరిత్రల" పై క్విజ్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ క్విజ్ పోటీలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక ప్రారంభించి మాట్లాడుతూ ఇలాంటి క్విజ్ పోటీలలో పాల్గొని ప్రభుత్వం నిర్వహించే వివిధ పోటీ పరీక్షలపై పట్టు సాధించవచ్చని, అలాగే ఇలాంటి క్విజ్ పోటీలు విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచి వారు ముందుకు సాగవచ్చని పేర్కొన్నారు. పోటీల నిర్వహణ అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు విద్యార్థులను ఎంపిక చేసి వారిని ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటయ్య (చరిత్ర), కనీస్ ఫాతిమా (ఇంగ్లీషు), సంపత్ (తెలుగు), రమేష్ (పొలిటికల్ సైన్స్), భాస్కర్ (ఆర్థిక శాస్త్రం) శ్రీధర్, శ్రీకాంత్, జీవవేణి, శేఖర్ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వరంగల్ రూరల్ డిఈఓకి ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం డైరీ క్యాలెండర్ అందజేత



**రాయపర్తి ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి :** వరంగల్ రూరలు డిఈఈ దానయ్యని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఎస్సీడ ఎస్టీ సంక్షేమ డైరీ మరియు క్యాలెండర్ ఇవ్వడం జరిగింది అని డివిజన్ ప్రెసిడెంట్ బి వెంకన్న తెలిపారు. సందర్భంగా కొన్ని సమస్యల మీద మాట్లాడినాము అన్నారు. కలిసిన వారిలో డివిజన్ ప్రెసిడెంట్ బి వెంకన్న, డివిజన్ సెక్రెటరీ టీ దామోదర్, కంపెనీ వైస్ ప్రెసిడెంట్ మేడి శ్రీనివాస్, జిల్లా సెక్రెటరీ జట్టి సురేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి వెంకన్న, మరియు జిల్లా వైస్ ప్రెసిడెంట్ డి బాబురావు, ప్రముఖులు పాల్గొన్నారు.

## గణేష్ కుంటా తండాలో కాంగ్రెస్ భారీ విజయోత్సవ ర్యాలీ

**ఉప సర్పంచి మూణావత్ ఈరా**

**రాయపర్తి ఫిబ్రవరి 18 ప్రజాజ్యోతి :** తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. ఇది సాధారణ విజయం కాదు ప్రజల విశ్వాసానికి వచ్చిన గొప్ప గెలుపుఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకొనీ బుధవారం గణేశ్ కుంట తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గణేశ్ కుంట తండా గ్రామ ఉప సర్పంచ్ మునావత్ ఈర గ్రామ వార్డ్ మెంబర్లు సుధాకర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మునావత్ శ్రీనివాస్ గ్రామ సీనియర్ నాయకులు భాస్కర్ సీతారాం రవి రమేశ్ హరల మంగు ఈర నరేశ్ దేవేందర్ వెంకన్న కార్యకర్తలు పాల్గొన్నారు కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొని గ్రామ వీధులన్నీ కాంగ్రెస్ నినాదాలతో మార్మోగాయి. ఈ విజయం కోసం కృషి చేసిన ప్రతి నాయకుడికి, ప్రతి కార్యకర్తకు, ప్రతి యువశక్తికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## అక్రమ ఇసుక దందాకు అడ్డాగా మారిన రాఘవరెడ్డిపేట

**– ఒక పర్మిట్‌తో రోజంతా ఇసుక రవాణా..**

**– ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ..**



**టేకుమట్ల ఫిబ్రవరి 18 ప్రజాజ్యోతి :** అక్రమ ఇసుక దందాకు మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామం అడ్డాగామారిందని ఈ దందాను అరికట్టాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఘవరెడ్డిపేట చలివాగు నుండి అక్రమ ఇసుక దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొన సాగుతుందని, స్పందించాల్సిన అధికారులు నిమ్మకునిరేత్తినట్లు వ్యవహరిస్తున్నారని, ఒక పర్మిట్‌తో పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని, ఈ దందా ఇలాగే కొనసాగితే భూగర్భ జలాలు అడుగంటి పోయి



చలివాగు పరివాహక ప్రాంత రైతులకు సాగు నీరు, తాగు నీరుకు ఇబ్బంది తలెత్తుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక దందాను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు..

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

ఎంఈఓ సలీం షరీఫ్

దాతల సహకారం అభినందనీయం

తొగర్రాయి పాఠశాలకు గ్యాస్ సిలిండర్, పొయ్యి వితరణ

కోదాడ రూరల్. ఫిబ్రవరి 18( ప్రజాజ్యోతి ): ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని మండల విద్యాధికారి సలీం షరీఫ్ పిలుపునిచ్చారు. బుధవారం తొగర్రాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల అవసరాల నిమిత్తం రైస్ మిల్ అధినేత యాద వెంకన్న రూ. 5000 విలువైన గ్యాస్ సిలిండర్, పొయ్యిని ఎంఈఓ సమక్షంలో



పాఠశాలకు అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ సలీం షరీఫ్ మాట్లాడుతూ,పాఠశాల అభ్యర్థనపై తక్షణమే స్పందించి విద్యార్థుల సౌకర్యార్థం విరాళం ప్రకటించిన యాద వెంకన్నను ప్రత్యేకంగా అభినందించారు. విద్యా వ్యవస్థలో దాతల భాగస్వామ్యం పెరిగినప్పుడే పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు.పాఠశాల మౌలిక వసతుల కల్పనలో చొరవ చూపిన ఉపాధ్యాయులను, దాతలను ఆయన అభినందించారు. అనంతరం యాద వెంకన్నను ఎంఈఓ, ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లిక్కి గురవమ్మ, ఉప సర్పంచ్ ఉమామహేశ్వరి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి గ్రామస్థుల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామసేవలో రైతు దాతృత్వం

6 లక్షల విలువ చేసే 4 గుంటల స్థలం

పంచాయతీ కార్యాలయానికి బహుకరణ

రైతుకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

తుంగతుర్తి, ఫిబ్రవరి 18,(ప్రజా జ్యోతి): గ్రామపంచాయతీ భవనం తోపాటు స్త్రీ శక్తి భవన కార్యాలయాల నిర్మాణానికి సుమారు రూ.6లక్షల రూపాయల విలువ చేసే నాలుగు గుంటల స్థలాన్ని గ్రామానికి చెందిన లకావత్ హుస్సేన్ అనే రైతు దాతృత్వంతో అందజేశారు. బుధవారం మండల పరిధిలోని గుడి తండా గ్రామంలో గ్రామ సర్పంచ్ గుగులోతు ఝాన్సీ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో గ్రామ అభివృద్ధి కోసం తన వంతు బాధ్యతగా భావించి ఈ




విలువైన స్థలాన్ని విరాళంగా ఇవ్వడం గ్రామస్తుల ప్రశంసలను అందుకున్నారు. గ్రామంలో పంచాయతీ భవనం లేకపోవడంతో అంగన్వాడి భవనంలో కొనసాగుతుండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో రైతు హుస్సేన్ చేసిన ఈ మహాదానం గ్రామ చరిత్రలో నిలిచిపోతుందని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజా ప్రయోజనాల కోసం ముందుకొచ్చిన రైతుకు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి ముందుకు రావాలని, స్థల దాత చేసిన ఈ సేవ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి పట్ల రైతు చూపిన సేవాభావం అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు.ఈ సమావేశంలో గ్రామ కార్యదర్శి చింత సురేష్, ఉప సర్పంచ్ గుగులోతు పద్మ, వార్డు సభ్యులు దారావత్ బుజ్జమ్మ, గుగులోతు శ్రీను, గుగులోతు సాగర్, గూగులోతు వినోద, పాతులోతు సరోజా, లకావత్ దామోదర్, లకావత్ భద్రమ్మ, గ్రామ పెద్దలు బానోతు వెంకన్న, గుగులోతు రమణ, పాతులోతు సూర్య, బానోతు భగవాన్, తదితరులు పాల్గొన్నారు.

# యాద్గార్ పల్లిలో గ్రూప్ వన్ ట్రైనీల క్షేత్రస్థాయి పరిశీలన

సన్మానించిన సర్పంచ్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 18,(ప్రజాజ్యోతి) : మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి లో ఈ మధ్యకాలంలో గ్రూపు – 1 లో సెలెక్ట్ కాబడిన ట్రైనీ డిప్యూటీలు ఆశా మనీష్, బొప్పిడి లలిత లహరి, చింతా రాహుల్,పాపినేని అఖిల్,కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ రెడ్డిబోయిన మేరీ గోల్డ్, మున్సిపల్ కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి లు ఫీల్డ్ విజిట్ లో భాగంగా యాద్గార్ పల్లి గ్రామాన్ని గత రెండు రోజులుగా సందర్శించడం జరిగింది. గ్రామంలో ప్రతి డిపార్ట్మెంట్ వారిగా



పేదవారికి అందవలసిన వివిధ సంక్షేమ పథకాల గురించి వివరాలు తెలుసుకున్నారు. పల్లెటూరి జీవన శైలి, ప్రభుత్వం కల్పిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు, వాటి అమలు తీరుపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. వారిని బుధవారం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహ సిల్దార్ శ్రీనివాస్, ఎంపీవో రమేష్,గ్రామ కార్యదర్శి విజయ్,హెడ్మాస్టర్ లావురి బాలు,వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కష్టపడితేనే విజయానికి మెట్టు

పదవ తరగతి విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తీర్ణులు కావాలి

'సాక్షి' స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య సూచన

సర్పంచ్, ఉప సర్పంచ్ విద్యార్థులకు దిశానిర్దేశం

తుంగతుర్తి, ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి): కష్టపడితేనే విజయ ఫలితం దక్కుతుందని, ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదవాలని సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య సూచించారు. బుధవారం మండల పరిధిలోని వెంపటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాక్షి పత్రిక సౌజన్యంతో పదవ తరగతి స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఉపసర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎల్లయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాలను దృష్టిలో పెట్టుకుని కష్టపడి చదవాలని అన్నారు. పదవ తరగతి పరీక్షలు జీవితంలో కీలక మలుపు అని, సమయాన్ని వృథా చేయకుండా పాఠ్యాంశాల పై పూర్తి దృష్టి పెట్టాలని తెలిపారు. రోజువారీ చదువు పట్టికను రూపొందించుకుని, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు అనుకూల వాతావరణం



కల్పించాలని కోరారు. క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఉంటే తప్పక ఉత్తీర్ణులవుతారని సర్పంచ్, ఉప సర్పంచ్ విద్యార్థులకు హితవు పలికారు. పదవ తరగతిలో మండలంలోని అత్యధిక శాతంతో ఉత్తీర్ణత సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులందరికీ విజయాశీస్సులు అందజేశారు. అనంతరం పాఠశాలలోని మౌలిక వసతుల ను అడిగి తెలుసుకొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్,సాక్షి పత్రిక తుంగతుర్తి సర్కులేషన్ ఇంచార్జి కాంపాటి వెంకటేశ్వర్లు, సాక్షి పత్రిక జర్నలిస్టు వర్దిల్లి వీరమల్లు, తల్లిదండ్రుల కమిటీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొండగడుపుల ఎల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ భాష బోయిన వెంకన్న, తూము బిక్షం, ఉపాధ్యాయులు వీరమల్లు, సురేందర్ రావు, బాలయ్య, సుచిత, నరసయ్య, పద్మ, మోతే శ్రీనివాస్, టీ.వీ రావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

వ్యవసాయ యాంత్రీకరణతో అధిక ఉత్పత్తులు

దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

1కోటి 16లక్షల సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు పంపిణి

దేవరకొండ, ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి) దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని రైతులకు సబ్సిడీ పైన మంజూరైన వివిధ రకాల వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆధునిక వ్యవసాయంలో వ్యవసాయ యాంత్రీకరణ కీలకపాత్ర పోషిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు అందిస్తుందని,ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ విజ్ఞప్తి చేశారు.వ్యవసాయ రంగంలో సాంప్రదాయ పద్ధతులతో వ్యవసాయం చేయడం మూలంగా తక్కువ దిగుబడితోపాటు అధిక ఖర్చు మూలంగా రైతు నష్టపోతున్నారని తెలిపారు.కృత్రిమ మేదస్సు ద్వారా తయారైన యంత్రాలు వాడకం ద్వారా సాగు వ్యయం తగ్గడంతో పాటు ఉత్పత్తుల పెరుగుతున్నాయని తెలిపారు. ప్రతి యంత్ర పరికరం పై ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ





యాంత్రీకరణ ద్వారా దేవరకొండ డివిజన్ కి 1759 పనిముట్లు గాను 1కోటి 16 లక్షల రూపాయల సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను అందజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తారని అన్నారు.అదేవిధంగా త్వరలో రాష్ట్ర ప్రభుత్వం తరపున గ్రామానికి ఒక్క వాలంటరీ నియమించాలని ప్రభుత్వం యోచిస్తుందని తెలిపారు.ఈకార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడిఏ శ్రీలక్ష్మి , మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, ఎం ఏ ఓ లు రవి కుమార్, రహేన, లక్పతి, యాదగిరి, రాజు, శ్రావణ కుమారి, రావుల పాండు, డిప్యూటీ చైర్మన్ జువేరియా తబస్సుం,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,చైర్మన్ వేణుధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మరుపాకల అరుణ సురేష్ గౌడ్,కౌన్సిలర్లు హన్మంత్ సాయిచంద్ర గౌడ్, అజయ్ , యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ నూతన మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులకు ఘన సన్మానం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 18,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ నూతన మున్సిపల్ చైర్ పర్సన్ గా భాధ్యతలు స్వీకరించిన చిలుకూరి సుధ, బాలకృష్ణ దంపతులను బుధవారం పట్టణ పద్మశాలి సంఘం తరుపున ఘనంగా సన్మానించారు. పద్మశాలి సంఘం స్టీరింగ్ కమిటీ, పట్టణ కమిటీ ల ఆధ్వర్యంలో గజమాలతో చైర్ పర్సన్ దంపతులను అభినందించి, సత్కరించారు.వారితోపాటు 14 వ వార్డు కౌన్సిలర్ వడ్డేపల్లి శ్రీనివాస్ ని కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ చరిత్రలో పద్మశాలి ఆడపడుచు చైర్మన్ గా ఎన్నిక కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. జనరల్ స్థానం లో (బిసి)పద్మశాలి ఆడపడుచు కు చైర్మన్





గా అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కు పద్మశాలీలందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భం గా చైర్మన్ సుధ బాలకృష్ణ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, మిర్యాలగూడ ను మోడల్ సిటీ గా తీర్చిదిద్ది, పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు తీర్చుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ అధ్యక్షుడు జెల్లా రాంబాబు, బావండ్ల పాండు, డాక్టర్ గుండు అంజయ్య, డాక్టర్ మిర్యాల కృష్ణయ్య,డాక్టర్ మనోహర్, అక్షిత, క్యామా వెంకటేశం, యర్రమాద దుర్గమ్మ, రాపోలు వెంకటేశ్వర్లు, బొల్లా లక్ష్మీనారాయణ, రావిరాల నాగేందర్, కోడి జనార్ధన్,మాజీ కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి శ్యామ్, జెల్లా శ్రీనివాస్, జిల్లా ప్రభాకర్, మురళి, శ్రీను పట్టణ కమిటీ సభ్యులు స్టీరింగ్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోదాడ మున్సిపల్ చైర్మన్ సంస్కారం

తనను సన్మానించిన మహిళా కౌన్సిలర్‌కు కుసుమ బాబు ఎదురు సన్మానం

కోదాడ మున్సిపల్ చైర్మన్ నివాసంలో అరుదైన దృశ్యం..


తోటి కౌన్సిలర్ గౌరవార్థం చైర్మన్ వినూత్న నిర్ణయం

కోదాడ టౌన్,ఫిబ్రవరి 18( ప్రజాజ్యోతి): కోదాడ పట్టణ మున్సిపల్ రాజకీయాల్లో





అరుదైన, ఆత్మీయ దృశ్యం ఆవిష్కృతమైంది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల సంపూర్ణ సహకారం మరియు ఆశీస్సులతో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు తన ఉదారతను చాటుకున్నారు.



మున్సిపల్ చైర్మన్ కుసుమ బాబు నివాసానికి చేరుకున్న 12వ వార్డు మహిళా కౌన్సిలర్ గుండోపునేని పద్మావతి నాగేశ్వరరావు, ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ భారీ పూలదండ వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అయితే, సన్మానం అందుకున్న మరుక్షణమే చైర్మన్ కుసుమ బాబు అక్కడున్న వారందరినీ ఆశ్చర్యపరిచే ఒక విచిత్ర సన్నివేశం చోటుచేసుకుంది. కౌన్సిలర్ పద్మావతి నాగేశ్వర రావు సన్మానం చేసిన వెంటనే, చైర్మన్ కుసుమ బాబు ఎంతో ఉదారతతో వ్యవహరించారు. తనతో పాటు కౌన్సిలర్‌గా గెలుపొందిన మహిళా ప్రతినిధికి గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతో, వెంటనే ఆమెను ఆహ్వానించి తిరిగి ఆమెకు పూలదండ వేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సాధారణంగా సన్మానాలు అందుకోవడమే తప్ప, ఒక ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తి తోటి మహిళా కౌన్సిలర్‌కు ఈ విధంగా ఎదురు సన్మానం చేయడం పట్టణంలో పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది. చైర్మన్ చూపిన ఈ పెద్దరికం, సంస్కారంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.ఈ సందర్భంగా చైర్మన్ కుసుమ బాబు మాట్లాడుతూ,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల నాయకత్వంలో కోదాడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కౌన్సిలర్లందరినీ కలుపుకొని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు. చైర్మన్ నివాసంలో జరిగిన ఈ ఆత్మీయ సన్మాన వేడుకలో చందా నిర్మల, వీరారెడ్డి, గుండెపునేని చందు,పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్ఞాన సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠాపన

కోదాడ టౌన్, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని ఆజాద్ నగర్ లో గల స్థానిక ప్రాథమిక పాఠశాలలో బుధవారం సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మాతృదేవోభవ ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి



మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ బాబు ,వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు లు ముఖ్య అతిథిలుగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా దేవత అయిన సరస్వతి దేవి విగ్రహన్ని పాఠశాలలో ప్రతిష్ఠించడం విద్యార్థుల్లో క్రమశిక్షణ, జ్ఞాన సముపార్జన పట్ల ఆసక్తిని పెంచుతుందని తెలిపారు. ఇటువంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తున్న మాతృదేవోభవ ఛారిటబుల్ సొసైటీ సభ్యులను, విగ్రహ దాత దేవరశెట్టి సొమ్మమ్మ జ్ఞాపకార్థం కుమారుడు దేవరశెట్టి లక్ష్మి నారాయణ , పుష్పవతి లను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ స్వప్న, ఆర్యవైశ్య పెద్దలు పైడిమర్రి వెంకటనారాయణ, ట్రస్ట్ అధ్యక్షులు పబ్బా గీత,దేవి, వెంకటేశ్వర్లు,సెక్రటరీ ఓరుగంటి రమా, వెంకటేశ్వర్లు,కోశాధికారి యాద రాణి,శ్రీనివాసరావు, బొగ్గారాపు రేఖ రామ్మూర్తి,మంజుల, ఆంజనేయులు యాద శ్రీనివాసరావు,ఓరుగంటి దీపిక,ధనలక్ష్మి , ఇమ్మడి సంధ్య సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



కమ్మర్‌పల్లి ఫిబ్రవరి 18,ప్రజా జ్యోతి. కమ్మరపల్లి మండలం లోని హాస కొత్తూరు ఉన్నత పాఠశాల కు చెందిన ముగ్గురు విద్యార్థులు సి ఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయినట్టు ప్రధానోపాధ్యాయురాలు అరుణ శ్రీ తెలిపారు. ఇటీవల నిజామాబాదు లో జరిగిన హాండ్ బాల్ పోటీలలో మంచి ప్రతిభ కనబర్చిన తొమ్మిదవ తరగతి విద్యార్థులు ప్రతిభ, రోషిణి, మహిపాల్ లను సెలెక్టర్ లు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారాని తెలిపారు. ఈ నెల 20 నుండి హైదరాబాద్ లో నాలుగు రోజుల పాటు జరిగే హ్యాండ్ బాల్ పోటీలలో ముగ్గురు విద్యార్థులు పాల్గొంటారని అన్నారు. పాఠశాల లో క్రీడలను ప్రోత్సహిస్తున్న గ్రామ సర్పంచ్ రేవతి గంగాదర్, గ్రామ అభివృద్ధి కమిటీ కి కృతజ్ఞతలు తెలిపిన హెచ్ ఎం,మరియు ఉపాధ్యాయులు తమ పాఠశాల నుండి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన విద్యార్థులతో పాటు వారికి శిక్షణ ఇచ్చిన పాఠశాల పి. డి. మాధురి లను అభినందించారు. క్రీడాకారులను సర్పంచ్ వీడీసీ అభినందించారు

## సీఎం కప్ పోటీలలో సత్తా చాటిన
# రెంజల్ మైనార్టీ గురుకుల పాఠశాల బాలికలు



రెంజల్, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి): సీఎం కప్ జిల్లా స్థాయి బాల్ బ్యాట్మెంటన్ ఫైనల్ పోటీలో రెంజల్ మండలం మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల బాలికలు గెలిచి సత్తా చాటారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం ఆఫ్ క్రీడా పోటీలలో భాగంగా మంగళవారం మోర్తాడ్ గ్రామంలో సీఎం కప్ జిల్లాస్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో రెంజల్ మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థినీలు బాల్ బ్యాట్మెంటన్ క్రీడలో విన్నర్ స్థానంలో నిలిచారు.బుధవారం పాఠశాల ప్రిన్సిపల్ అర్షియా నజం,పిడి భాగ్యశ్రీ,పిఈటి శ్యామల,ఉపాధ్యాయ బృందం విద్యార్థినీలను అభినందించారు.

# సీఎం కప్ రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపిక



కమ్మర్ పల్లి ఫిబ్రవరి 18,ప్రజా జ్యోతి. సీఎం కప్ నెట్‌బాల్ క్రీడా పోటీలో జిల్లా స్థాయి ఎంపికల్లో జడ్పీహెచ్ఎస్ కోనసముందర్ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ప్రతిభ చాటారు.తొమ్మిదవ తరగతికి చెందిన నికిత,బి.వెన్నెల రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులు ఈ నెల ఫిబ్రవరి 19, 20, 21, 22 తేదీలలో మహబూబ్ నగర్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు.విద్యార్థుల విజయం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.మధుపాల్ హర్షం వ్యక్తం చేశారు.గ్రామ సర్పంచ్ బెజ్జారం రాకేష్,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మేల్ల గంగాధర్,గ్రామ కమిటీ సభ్యులు,ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులను అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలోనూ ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు.

# పల్లె దవఖానాల్లో మందుల కొరత

– వైద్యాధికారి రాజీనామాతో కుంటుపడ్డ ఆసుపత్రి
– మధ్యతరగతి వారికి తీవ్ర ఇబ్బందులు – ప్రైవేటు ఆసుపత్రిలను ఆశ్రయించాల్సిన దుస్థితి




కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 18 భిక్కనూరు (ప్రజా జ్యోతి) బిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామంలోని పల్లె దవఖానాలో వైద్యాధికారి లేక పేద, మధ్యతరగతి రోగుల సంఖ్య పెరగడంతో సరైన మందులు లేక ఆసుపత్రి పనితీరు కుంటుపడిపోయింది. ఈ విషయమై ఎంబిసి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్రకన్వీనర్ మాట్లాడుతూ... జంగంపల్లి గ్రామ వైద్యాధికారి రాజీనామాతో, ఆసుపత్రిలో సరైన వైద్య సేవలు లేక గ్రామంలోని అన్ని వర్గాల వారికి తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు చాలా ఇబ్బందికర వాతావరణం ఉందని ఆయన పేర్కొన్నాడు. గర్భిణీ స్త్రీలను పరీక్షించడానికి రాజంపేటకు వెళ్లే క్రమంలో అవస్థలు పడుతున్నారని, అత్యవసర పరిస్థితుల్లో ఎటు తోచని స్థితిలో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నాడు. రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి రావలసిన అన్ని రకాల మందులు సకాలంలో రాకపోవడం వల్ల కూడా



ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి ఆసుపత్రిలో కొత్త వైద్యురాలని నియమించాలని కోరారు.

# బీసీ ఉపకార వేతనాల లాగిన్ ఓపెన్ చేయాలి

– బీసీ విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు సరైన సమయంలో అందక, దరఖాస్తుల నిరాకరణ
– బీసీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపకార వేతనాలు ఇవ్వాలి
– బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతాధికారులతో సమీక్షించాలి



కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 18 బిక్కనూరు (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలంలోని జంగంపల్లి కి చెందిన తెలంగాణ ఎంబిసి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ గోత్రాల శివశంకర్ మాట్లాడుతూ... బుధవారం రోజు బిసి మంత్రిత్వ శాఖ పొన్నం ప్రభాకర్ తో ఫోన్ కాల్ లో మాట్లాడడం జరిగింది. ఇందులో బీసీ విద్యార్థుల ఉపకార వేతనాల గడువు మార్చిలో పూర్తవుతుందని, కాబట్టి గడువు కాలం ముగియకముందే విద్యార్థినీ,విద్యార్థులకు ఉపకార వేతనాలను అందించాలని కోరాడు. కలెక్టరేట్ లకు, శాఖ అధికారులకు ఉత్తర్వులను జారీ చేసి, బీసీ విద్యార్థుల దరఖాస్తులను స్వీకరించి వారికి న్యాయం చేయాలని మంత్రితో ఫోన్ కాల్ లో సంభాషించాడు.

# యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ పున ప్రారంభం గ్రామ ప్రజల్లో ఆనందం














ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి. 18 ఇందల్వాయి మండల కేంద్రంలో ఇందల్వాయి హైదరాబాద్ జోన్. దేశభక్తిగా పేద నిరుపేద ప్రజలకు చేరువుగా సేవలు అందిస్తున్న విశ్వాసనీయ బ్యాంకు గా నిలిచింది. హైదరాబాద్ జోనల్ హెడ్ ఆఫీస్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఇందల్వాయి బ్రాంచ్ పున ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఇందల్వాయి బ్రాంచ్ లో సుమారు 150 కోట్ల పైగా వ్యాపారం నమోదు అవుతూ క్రాప్ లోన్లు అగ్రికల్చర్ రుణాలు మహిళ రుణాలు వ్యక్తిగత రుణాలు తదితర సేవలను సులభంగా అందుతున్నాయి బ్రాంచ్ మేనేజర్ విక్రమ్ మహాత్ నాయకత్వంలో బ్యాంకు సేవలు ప్రజలకు మరింత చురుకుగా అవుతున్నాయని ఖాతాదారులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ గంగారం తండా సంగీత దిలీప్ మాట్లాడుతూ ఉంటి వరకు గ్రామ ప్రజలకు బ్యాంకు సేవలు పై అవగాహన తక్కువగా ఉండేది. ఇప్పుడు మన గ్రామాల్లోని యూనియన్ బ్యాంక్ అందుబాటులో ఉండడం వల్ల ప్రతులు మహిళలు యువత అందరూ సులభంగా రుణాలు పొందుతున్నారు బ్యాంకు అందిస్తున్న సేవలు చాలా మంచివి అని అన్నారు. డిపిఎం సంధ్యారాణి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు ప్రత్యేక రుణాలు వ్యక్తిగత రుణాలు కూడా అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి యూనియన్ బ్యాంక్ అందిస్తున్న సహకారం ప్రశంసనీయం అని ఆమె అన్నారు. గ్రామ ప్రజలు కూడా బ్యాంక్ పునః ప్రారంభం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఆర్థిక సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంగారం తండా సర్పంచ్. సంగీత దిలీప్.పార్టీ తండా సర్పంచ్ గంగాధర్ నాయక్. స్కూల్ తండా రెడ్డి నాయక్. గేట్ తాండ సర్పంచ్ భగత్ సింగ్ ఫర్టిలైజర్ ప్రసాద్. జోనల్ ఆఫీస్ హెడ్ ఎమ్ రవీందర్ బాబు. డీజీఎం రీజినల్ హెడ్ నిజామాబాద్. కే అరుణ సవిత. ఏజీఎం ఆఫ్ నిజామాబాద్. శ్రీలత ఎలా. పిల్లల బ్రాంచ్ మేనేజర్ విక్రమ్ మవిత. ఫీల్డ్ ఆఫీసర్ రాజేందర్.జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సంధ్యారాణి. సీసీలు ఉదయ్. సిఏలు. రాధిక.కవిత. మమత ప్రియాంక రత్న విజయ భాగ్య సరళ బ్యాంక్ సిబ్బంది సాయిబాబా వంశీ కే మోహన్ జగదీష్ డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# ప్రజల పైన ప్రయివేట్ బ్యాంకుల అరాచకాలు

– ప్రైవేట్ బ్యాంకుకు డిఆర్‌టితో నోటీసులు ఇచ్చాం – విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురికావద్దు
– మీడియా ముఖంగా సెయింట్ పాల్స్ యాజమాన్యం ఎనొక్ పాల్ స్పష్టం






ఆర్మూర్, ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి) విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేయొద్దని సెయింట్ పాల్ హై స్కూల్ ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు.ఓ ప్రైవేట్ బ్యాంకు లోన్ రికవరీ పేరిట పాఠశాల భవనాన్ని జప్తు చేస్తున్నారన్న విషయం తెలుసుకొని విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున చేరుకున్నారు.పాఠశాల యాజమాన్యం, ప్రైవేట్ బ్యాంకు ఆర్థిక లావాదేవీలు కోర్టులో చూసుకోవాలని విద్యార్థులకు పరీక్షల సమయం సమీపిస్తు ఉన్నందున విద్యార్థుల జోలికి రాకూడదని తల్లిదండ్రులు నిరసన చేపట్టారు. పేదలకు అండగా నిలుస్తున్న సెయింట్ పాల్ స్కూల్ కు తాళం వేయడం సరికాదన్నారు.విద్యార్థులు,హాస్టల్ పిల్లలు ఉంటున్న స్కూల్ ప్రాంగణంలోకి పోలీసులు చేరుకోవడంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారని చెప్పారు.

- విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన గురి లికావద్దు.
- స్కూల్ యాజమాన్యం ఎనొక్ పాల్.

క్రెడిట్ స్కోర్ ఆధారంగా అవసరంలేని రుణ మొత్తాన్ని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ వారు. లోన్ ఇచ్చిందని సెయింట్ పాల్స్ స్కూల్ యాజమాన్యం ఎనొక్ పాల్ ,స్పష్టం చేశారు.వాయిదాల వారీగా చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లిస్తున్నప్పటికీ ప్రైవేట్ బ్యాంకు ఫ్లోటింగ్ రేటు వడ్డీతో అదనపు డబ్బులను వసూలు చేసిందని చెప్పారు.ఇదే విషయాన్ని ప్రైవేట్ బ్యాంకు వారిని వివరాలు కోరగా దాటా వేస్తూ ఉండడంతో పొంతన లేని సమాధానాలు చెబుతూ ఇబ్బందులకు గురి చేశారని మాట్లాడారు.ప్రైవేట్ బ్యాంకు ఆగడాలను చట్టపరంగా ఎదుర్కొనందుకే రుణ రికవరీ ట్రిబ్యునల్ కోర్టులో పిటిషన్ వేశామన్నారు. రుణ రికవరీ ట్రిబ్యునల్ కోర్టు ప్రైవేటు బ్యాంకుకు మార్చి 12 లోపు హాజరుకావాలని నోటీసులు జారీ చేసామన్నారుడిఆర్టి ఇచ్చిన నోటీసులను ప్రైవేట్ బ్యాంకువారు.బేఖాతరు చేస్తూ,అనవసర రాద్ధాంతం చేసేందుకు తప్పుడు ఆధారాలతో కోర్టు నోటీసులు ఉన్నాయని చెప్పి స్కూల్ ను సీజ్ చేసేందుకు ప్రయత్నించారన్నారు. ముందస్తు సమాచారం ఏది ఇవ్వకుండా పదిహేను రోజుల ముందు తమకు నోటీసులు జారీ చేయకుండా పాఠశాల కార్యాలయానికి తాళం వేశారన్నారు.ఈ విషయంలో అనవసర రాద్ధాంతం చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగనివ్వమని వారు వివరించారు. ఈ సమావేశంలో హైకోర్టు అడ్వకేట్ భానోదయ, పాఠశాల కుటుంబ సభ్యులు సేసిలియా ఎనొక్, కేథరిన్ పాల్ ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రం,
# నర్సరీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 18. (ప్రజాజ్యోతి) సదాశివ నగర్ మండలం తిర్మన్ పల్లి లోని అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుదవారం సందర్శించారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతో ముచ్చటించిన కలెక్టర్, వారి చదువు, ఆరోగ్యం, పోషకాహారంపై ఆసక్తిగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారులు చెప్పిన రైమ్స్, అక్షరాలు, సంఖ్యలను శ్రద్ధగా విని చిన్నారుల ఉచ్చారణ, ఆత్మవిశ్వాసం, అభ్యసన స్థాయిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆటల ద్వారా, పాటల ద్వారా బోధన కొనసాగించాలని, ప్రతి చిన్నారి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రంలో అందిస్తున్న పోషకాహారం, హాజరు రిజిస్టర్లు, స్టోర్ రూమ్ నిర్వహణను పరిశీలించి, అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. చిన్నారుల అభివృద్ధికి ఆటల ద్వారా బోధన, పరిశుభ్రత, సురక్షిత వాతావరణం కీలకమని పేర్కొన్నారు.కేంద్రం నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు.స్టోర్ రూమ్‌లోని పోషకాహార నిల్వలను తనిఖీ చేసి పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.చిన్నారుల విద్య, ఆరోగ్యం, పోషణ అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అంగన్వాడి కేంద్రాల పనితీరును మరింత మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.అనంతరం నర్సరీ లలో మొక్కల పెంపకం విధానం, విత్తనాల నాణ్యత, నీటిపారుదల సౌకర్యాలు, సంరక్షణ చర్యలను కలెక్టర్ పరిశీలించారు. మొక్కల సంరక్షణలో శాస్త్రీయ పద్ధతులు అనుసరించాలని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు.నర్సరీల ద్వారా పర్యావరణ పరిరక్షణకు, హరితాభివృద్ధికి కలిగే ప్రయోజనాలను వివరించిన కలెక్టర్, పెద్ద ఎత్తున మొక్కల ఉత్పత్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడి, నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, అవసరమైన వనరులపై ఆరా తీశారు. నర్సరీల నిర్వహణ సమర్థవంతంగా ఉండేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రమీల, డి ఆర్ డి ఓ సురేందర్, మండల ప్రత్యేక అధికారి సతీష్, ఎంపీడీవో,మండల అధికారులు, ఐసిడిఎస్ సిబ్బంది , గ్రామ ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో వేసవిలో నీటి ఎద్దడి రానివ్వం

– మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ – బుర్ర మత్తడి, ఫిల్టర్ బెడ్ల పరిశీలన



కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 18. (ప్రజాజ్యోతి) ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచనలతో తాగునీటి నివారణకు ప్రణాళిక. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కామారెడ్డి పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సూచన మేరకు బుధవారం ఆమె పట్టణంలోని బుర్ర మత్తడి,ఫిల్టర్ బెడ్లను మున్సిపల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు.ఈ సందర్భంగా ఫిల్టర్ బెడ్ల పనితీరును పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. పట్టణంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బుర్ర మత్తడి వద్ద ప్రస్తుతం ఉన్న వనరులకు అదనంగా మరో మూడు కొత్త బోర్లు వేయించాలని,వీటికి అంతరాయం లేని విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేకంగా ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి,ఏఈ వేణు ప్రసాద్‌లకు ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా ఫిల్టర్ బెడ్ల వద్ద పరిశుభ్రత విషయంలో రాజీ పడకూడదని,ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని సూచించారు.ప్రతి ఇంటికి తాగునీరు సక్రమంగా అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కోరారు.వేసవి ప్రణాళికలో ఏవైనా లోపాలు ఉంటే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి,ఏఈ వేణు ప్రసాద్‌లతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు అన్వర్,కాల్ల గణేష్, భాస్కర్ గౌడ్,గడ్డమీద మహేష్,అంజద్,లడ్డు, భూపతి,గంగాధర్, వాజిద్,లోలం శ్రీనివాస్, జెర్సీ నర్సింహులు, మామిడి లక్ష్మణ్,కె. లలిత, బబ్లు,మాజీద్, జావేద్,యూనుస్, సిద్దిఖ్,గ్యార సాయిలు, మన్సూర్ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వెల్మకన్న వసురం తండాలో పాఠశాల ప్రహరీ గోడకు భూమి పూజ



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 18** వెల్మకన్న వసురం తండాలో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కుమ్మరి శివలీల సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధి గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు ప్రహరీ గోడ నిర్మాణం అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చౌదరి పేట ప్రభు వార్డు సభ్యులు శత్రు నాయక్, గణేష్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రవి సాగర్, బొడ్ల అశోక్, నాగరాజు, సాయి గౌడ్, రజాక్, గోపాల్, మాన్య రాజు, రమేష్, శీను, విటల్, భాస్కర్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతితో ఎస్పీ వెంకట్ రెడ్డి

– ముఖాముఖి ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ



**నారాయణఖేడ్ పిబ్రవరి 18 ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ డి ఎస్పీ వెంకట్ రెడ్డితో ప్రజా జ్యోతి రిపోర్టర్ రాములతో డి ఎస్పీ వెంకట్ రెడ్డి ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఖేడ్ ప్రాంత ప్రజల సహకారం తోనే నేరాల నియంత్రణ పూర్తిగ సాధ్యమవుతదన్నారు. నేరాలను అరికట్టేందుకు పూర్తిస్థాయిలో పోలీస్ డిపార్ట్మెంట్ సిద్ధంగా ఉందన్నారు. పెదప్రజలకు న్యాయంకోసం ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. చేసినట్లు తెలిపారు. ప్రజల సమస్యలు ఉంటే నేరుగ కుడ నాకు సంప్రదించలని, పరిష్కరానికి కృషి చేస్తానన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో పని చేస్తామన్నారు. నారాయణఖేడ్ ప్రాంతంలో గంజాయి రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపుతామన్నారు. పెందుర్తి ప్రాంతం నుంచి నగరానికి గంజాయి తరలించేందుకు అనేక మార్గాలు ఉన్నాయని, వాటిని పూర్తిగా తమ ఆగీవంలోనికి తీసుకుంటామన్నారు. సీఐ రామకృష్ణ అనేక మార్గాలు ఉన్నాయని, వాటిని పూర్తిగా తమ ఆధీనంలోనికి తీసుకుంటామన్నారు. సీఐ రామకృష్ణ వినతి మేరకు గంజాయి రవాణా ఆటకట్టించేందుకు నారాయణఖేడ్ లో పోలీస్ అదనపు సిబ్బందిని సమకూర్చామన్నారు. ఆర్థిక నేరాలపై కూడా పూర్తిగా దృష్టి సారిస్తున్నామన్నారు. గంజాయి రవాణా/వినియోగం, బహిరంగ మద్యపానం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. యువతకు గంజాయి సరఫరా చేస్తున్న వారిపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది ప్రేమ్ కుమార్, రవీందర్, రామారావు తదితలు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా 8వ మహాసభలు జయప్రదం చేయండి

– ఫిబ్రవరి 20వ తేదీలో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి
– ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టీ రాజేష్



**జహీరాబాద్, ఫిబ్రవరి 18( ప్రజా జ్యోతి న్యూస్)** ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి టీ రాజేష్ మాట్లాడుతూ.. 1970 త్రివేంద్రంలో ఏర్పడిన భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యారంగ సామాజిక సమస్యలపై పోరాడుతుంది. విద్యార్థుల సమస్యల పరిష్కారానికై అనేక నిరసన కార్యక్రమాలు, సెమినార్లు, నిర్వహిస్తూ నిరంతరం విద్యార్థుల వెంటే వారికి అండగా ఉంటుంది. ఇలాంటి గొప్ప చరిత్ర ఉన్న భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కి మాత్రమే ఉంది సంగారెడ్డి జిల్లా 8వ మహాసభలు మన జహీరాబాద్ లో నిర్వహిస్తున్నాం. ఈ ఫిబ్రవరి 20వ తేదీలో, జహీరాబాద్ పట్టణ ప్రాంతంలో జరుగుతున్న, ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా 8వ మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షులు సాయి గౌడ్, నాయకులు, హరీష్, రహీమ్, అబ్దుల్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## కారు ప్రమాదంలో బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షుడు మృతి







**మెదక్ కొల్చారం (ప్రజాజ్యోతి) పిబ్రవరి 18:** మెదక్ పట్టణానికి చెందిన వీవీ సిల్క్స్ యజమాని, బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షులు వనపర్తి రోహిత్ గుప్తా రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ పట్టణానికి చెందిన వీవీ సిల్క్స్ యజమాని, బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షులు వనపర్తి రోహిత్ గుప్తా, తన స్నేహితుడు కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి కి చెందిన విజయ్ తో కలిసి విజయవాడలో జరిగిన భారత చైతన్య యువజన పార్టీ బీసీ సింహగర్జన కార్యక్రమానికి హాజరై తిరిగి మెదక్ కు వస్తున్నారు. ఈ క్రమంలో రోహిత్ నడుపుతున్న కారు రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ప్రమాద వషాత్తు ఢీ కొట్టి పక్కనే ఉన్న కట్ చేసిన చెట్టు మొదలు పై నుండి కిందికి వెళ్ళింది. ఈ సంఘటనలో రోహిత్ గుప్త అక్కడికక్కడే మృతి చెందగా విజయ్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే క్షతగాత్రున్ని 108 సహాయంతో మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న స్నేహితులు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్ లు మెదక్ నుండి తరలివచ్చారు. మృతుని సోదరుడు వనపర్తి సురేష్ సంఘటన స్థలానికి చేరుకొని కంటతడి పెట్టారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బట్టి జగపతి, కౌన్సిలర్ బట్టి ఉదయ్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, కొండా శ్రీనివాస్, పురం నారాయణ, రమేష్, బొద్దుల కృష్ణ, చక్రపాణి తదితరులు తరలి వచ్చిశోక సంద్రంలో మునిగి పోయారు. మృతునికి భార్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు.

# భూ సమస్యలు తీర్చేందుకే భూముల రీ సర్వే

– భూముల రీ సర్వేకు ప్రజలు సహకరించాలి – సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఏడి కిషన్



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి18** భూ సమస్యలను తీర్చడానికి భూములు రీ సర్వే చేయడం జరుగుతుందని మెదక్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఏడి కిషన్ గ్రామస్తులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని పాంపల్లి గ్రామంలో భూభారతి భూములు రీ సర్వే గ్రామసభ అవగాహన సదస్సును గ్రామ సర్పంచ్ పెరుమండ్ల కాడి యశోద బాలకృష్ణ అధ్యక్షతన సమావేశాన్ని (తాత్కాలిక) గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మెదక్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఎడి కిషన్ నర్సాపూర్, ఆర్డీవో మైపాల్ రెడ్డి ,డిఐ రాంరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తాసిల్దార్ కృష్ణ మాట్లాడుతూ భూముల రి సర్వే ద్వారా గ్రామాల్లో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని సర్వేకు వచ్చిన అధికారులకు గ్రామస్తులు సహకరించాలని అన్నారు. అనంతరం ఏడి కిషన్ మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం భూభారతి 2025 చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని దీంతో గ్రామాలలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం జరుగుతుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎప్పుడో 100 సంవత్సరాల క్రితం భూ సర్వే నిర్వహించారని మన తెలంగాణ రాష్ట్రంలో నిజాం కాలంలో సర్వే జరిగిందని అదే సర్వేతో నేటికీ కొనసాగుతుందని అన్నారు. దీంతో కొన్ని రికార్డులు కనిపించక అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు మళ్లీ తిరిగి ప్రభుత్వం ఆ రికార్డులన్నింటినీ ఆధునికరించడానికి భూముల రీ సర్వే కార్యక్రమాన్ని తేవడం జరిగిందన్నారు. డిజిటల్ సర్వే తో ఎంతో ప్రయోజనం ఉంటుందని దీని ద్వారా రైతులకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని అన్నారు. సర్వే అధికారులు గ్రామంలో సర్వే నిర్వహించినప్పుడు రైతుకు సంబంధించిన భూమి వివరాలు సంబంధిత దస్తావేజులను అధికారులకు అందజేయాలన్నారు. పొజిషన్ చూసి గ్రామసభల ద్వారా కొత్త సర్వేనెంబర్ డిజిటల్ పాస్ బుక్కులు మ్యాప్ తో సహా అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే మొదట గ్రామ శివారు వ్యవసాయ భూమి, గ్రామ కంఠం, మూడు భాగాల్లో డిజిటల్ సర్వే నిర్వహిస్తారన్నారు. గ్రామాల్లో ఇంటి స్థలల విషయంలో సర్వే నాడు గ్రామస్తులు విధిగా ఉండి పొజిషన్ సంబంధిత పత్రాలు అధికారులకు అందించాలన్నారు. దీంతో సర్వే అనంతరం కొత్త ఇంటి నెంబర్లను ఇంటి స్థలాల టైటిల్ ఓనర్ షిప్ రైట్ అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం గ్రామాలలో పొజిషన్ పట్టా సాదాభాయినామా ఇలా అనేక రకాల ఇబ్బందులు ఉన్నాయని డిజిటల్ సర్వే తో గ్రామస్తులు పూర్తిస్థాయి సహకార సహకారాలు సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సర్వేకు సహకరించి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని గ్రామస్తులకు సూచించారు అనంతరం అధికారులను గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ రామారావు ఆర్ ఐ విజయలక్ష్మి,, సర్వేయర్ మొగులయ్య , పంచాయతీ కార్యదర్శి జ్యోతి, జిపిఓ వేణుగోపాల్, గ్రామ ఉపసర్పంచ్ గాదే సత్యనారాయణ, వార్డు సభ్యులు నాయిని కృష్ణ గౌడ్, పాము సత్యనారాయణ, పాం శోభ, గాదే రాకేష్ సదశివపల్లి సర్పంచ్ బోయిన వీరయ్య , మాజీ సర్పంచ్ పాంద్ర నర్సింగరావు,పాంపల్లి గ్రామ పెద్దలు, యువకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిజికల్ సైన్స్ మండల స్థాయి టెస్టులో పిఎంశ్రీ కూచన్‌పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

– మండల విద్యాధికారి మధుమోహన్



**ఘవేలి ఘనపూర్ (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 18:** విద్యార్థి దశ నుండే పోటీ తత్వాన్ని పెంపొందించుకో వాలంటే ఇలాంటి టాలెంట్ టెస్ట్ లు అవసరమని హవేలీ ఘనపూర్ మండల విద్యాధికారి నాచారం మధుమోహన్ స్పష్టం చేశారు. ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ మెదక్ జిల్లా ఆదేశాల మేరకు బుధవారం జిల్లాలోని అన్ని మండలాల్లో 8 , 9 తరగతులకు ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.. అందులో భాగంగా మండల ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ ను ఉన్నత పాఠశాల హవేలీ ఘనపూర్ లో మండల సైన్స్ ఫోరం మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ టాలెంట్ టెస్ట్ లో 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి నాచారం మధుమోహన్ మాట్లాడుతూ ఇలాంటి టాలెంట్ టెస్ట్ ల వలన విద్యార్థులలో . పోటీతత్వం , చదువు పట్ల ఆసక్తి, మరియు విషయ అవగాహన పెంపొందుతుం దని, ముఖ్యముగా. విద్యార్థి దశ నుండే విద్యార్థులు. ఇలాంటి టాలెంట్ టెస్ట్. నిర్వహించడం వలన పోటీ తత్వం పెంపొందుతుందన్నారు. మరియు రాబోయే కాలములో మనుగడ సాధించాలంటే ఇలాంటి పరీక్షలు చాలా ఉపయోగపడతాయని అన్నారు. తర్వాత జరిగిన కార్యక్రమంలో మండల స్థాయి ప్రథమ , ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు మండల విద్యాధికారి మధుమోహన్ బహుమతులు అందజేశారు. మండల స్థాయిలో ప్రథమ బహుమతి జి కీర్తి ప్రియ (కూచన్ పల్లి ఉన్నత పాఠశాల) ద్వితీయ బహుమతి హార్థిక (కూచన్ పల్లి) తృతీయ బహుమతి భరత్ చంద్ర (మహాత్మా గాంధీ జ్యోతిరా పూలే బాలుర పాఠశాల)విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులు ఈ నెల 23 వ తేదీన మెదక్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించే జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ కు హాజరవుతారని సైన్స్ ఫోరం బాధ్యులు మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యులు రాజశేఖర్ మరియు సైన్స్ ఫోరం బాధ్యులు పోచయ్య, ఎల్ మల్లారెడ్డి, స్వప్న, ఎన్. శ్రీనివాస్ సాయిబాబా వివిధ పాఠశాల నుండి సైన్స్ ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## పట్టపగలు విద్యుత్ దీపల వెలుగులు

నిర్లక్ష్యంలో విద్యుత్ అధికారులు



**హేవెలి ఘనపూర్ (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 18** గ్రామాల్లో మరియు పట్టణాల్లో విద్యుత్ సిబ్బంది, పంచాయతీ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల పగటిపూట కూడా వీధి దీపాలు వెలుగుతూనే ఉన్నాయి. ఇదే ఘటన హేవెలి ఘనపూర్ మండలం గాజిరెడ్డి పల్లి లో వెలుగు చూసింది. దీనివల్ల వందలాది యూనిట్ల విద్యుత్ వృధా అవుతోంది. ఈ సమస్యపై అధికారులు పట్టించుకోకపో వడం, ఆటోమేటిక్ సెన్సార్లు లేకపోవడం వల్ల నిరంతరం వెలుగుతున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా వీధి లైట్లు వెలగడం వల్ల భారీగా విద్యుత్ వృధా అవుతోంది. విద్యుత్ అధికారుల పర్యవేక్షణ లోపం, గ్రామ పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యం దీనికి ప్రధాన కారణమని చెప్పొచ్చు. వీధి దీపాల నిర్వహణను ప్రైవేట్ సంస్థలకు అప్పగించినా, వారు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సెన్సార్లు ఏర్పాటు చేయడం లేదా మూడో లైన్ ద్వారా నిరంతరం వెలగకుండా చర్యలు తీసుకుంటేనే వృధా అవుతున్న విద్యుత్ ను అరికట్ట వచ్చని గ్రామంలోని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కైనా నిరంతరం విద్యుత్ దీపాలు వెలగకుండా సమస్యను సంబంధిత సిబ్బంది పరిష్కారించాలని డిమాండ్ చేస్తున్నారు.

## గుడికందుల పాఠశాలలో ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్



**తొగుట, ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి):** తొగుట మండలం గుడికందుల పాఠశాలలో బుదవారం ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండల స్థాయిలో నిర్వహించిన ఫిజికల్ సైన్స్ టెస్టులో ఘనపురం పాఠశాలకు చెందిన ప్రణయ్ రిత్విక్ ప్రథమ స్థానం, తొమ్మిదవ తరగతి చదువుతున్న నిహారికకు మూడో స్థానం, గుడి కందుల పాఠశాలకు చెందిన లాస్య ద్వితీయ స్థానాన్ని సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెమొంటోలతో పాటు ప్రశంసాపత్రాలను అందించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అంజి రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే శాస్త్రీయ దృక్పథంతో కూడిన చదువు అవసరమని విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించి నూతన ప్రయోగాలతో శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావుపేట్ ప్రధానోపాధ్యాయురాలు నయీమ కౌసర్, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు హనుమారెడ్డి, లక్ష్మయ్య, శ్రీనివాస్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యల పరిష్కారమే ధ్యేయం

– త్వరలో అర్హులందరికీ పింఛన్లు
– నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం
– 18 వ వార్డు కౌన్సిలర్ శ్రీరాం సరస్వతి – నరేందర్





**దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి 18( ప్రజాజ్యోతి)** వార్డు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తానని 18 వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సరస్వతి నరేందర్ అన్నారు. బుధవారం రోజున 18 వ వార్డులో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా అధ్వానంగా మారడంతో మున్సిపల్ సిబ్బందిని పిలిపించి డ్రైనేజీని శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వార్డు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా అర్హులైన 18 వ వార్డు ప్రజలకు ఆసరా పింఛన్లు ఇప్పిస్తామన్నారు. గూడు లేని నిరుపేదలకు త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి శ్రీకారం చుడతామని తెలిపారు. వార్డు అభివృద్ధికి ప్రజలు పార్టీలను పక్కకు పెట్టి అభివృద్ధికి సహకరించాలని వారు సూచించారు.

## దుబ్బాక అభివృద్ధికి దిశానిర్దేశం

– బండి శ్రీలేఖ రాజుకు హరీష్ రావు, కేసీఆర్ ఆశీస్సులు





**దుబ్బాక, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి):** దుబ్బాక మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్‌గా ఘన విజయం సాధించిన బండి శ్రీలేఖ రాజు బుధవారం మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు మరియు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ లను మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా దుబ్బాక మున్సిపాలిటీతో పాటు 12వ వార్డు అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారు సూచించినట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు --- రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, వీధిదీపాలు వంటి సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని బండి శ్రీలేఖ రాజు హామీ ఇచ్చారు. ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, దుబ్బాకను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అహర్నిశలు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ భేటీతో దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధికి మరింత ఊపొస్తుందని పార్టీ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేశాయి.

# శ్రీ చైతన్య పాఠశాలలో షీ టీం అవగాహన కార్యక్రమం




**పరిగి, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి) :** మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టగడానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాలతో పరిగి డీఎస్పీ శ్రీనివాస్ సూచన మేరకు బుధవారం పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాలలో పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సిములు అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ స్వాతి సమక్షంలో విద్యార్థులకు వివిధ అంశాలపై చైతన్య పరచడం జరిగింది. మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, డయల్ 100, షీ టీం హెల్ప్‌లైన్ నెంబర్ 181, సీసీ కెమెరాల ప్రాముఖ్యత వంటి అంశాలపై వివరించారు. అలాగే బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా నిరోధక చర్యలపై అవగాహన కల్పించారు. మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం మరియు సైబర్ నేరాలపై (హెల్ప్‌లైన్ నం. 1930) తీసుకోవాల్సిన చర్యలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు అలాగే షీ టీం సభ్యులు సావిత్రి, శోభ పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.

# విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రానించాలి

– కరాటే కిట్స్ అందించిన ప్రొద్దుటూరు గ్రామ వార్డు సభ్యులు
– నరేందర్ రెడ్డి, అనితరమేష్, మాధవ్, సింహంరాజు, తిరుపతి రెడ్డి



**శంకర్పల్లి, ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి) :** ప్రొద్దటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం ఆ గ్రామ వార్డు సభ్యులు విద్యార్థులకు కరాటే కిట్స్ అందజేశారు. 2వ వార్డు సభ్యులు ఏనుగు నరేందర్ రెడ్డి, 3వ వార్డు సభ్యులు నట్టల అనిత రమేష్, 6వ వార్డు సభ్యులు ఎంకెపల్లి మాధవ్,7వ వార్డు సభ్యులు బ్యాగారి సింహంరాజు,10వ వార్డు సభ్యులు కవేలి తిరుపతి రెడ్డి కలిసి, కరాటే మాస్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే ఆడుటకు అవసరమైన కిట్లని వారి సొంత నిధులతో అందించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటలల్లో రానించాలన్నారు. విద్యార్థులకు తమ వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ కరాటే కిట్స్ అందించి వార్డు మెంబెర్స్ కి ధన్యవాదాలు తెలియజేశారు. మన గ్రామనికి అన్ని రంగాల్లో మంచి పేరు తెస్తామన్నారు. వారి తల్లిదండ్రులు కూడా కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,మాజీ సర్పంచ్ ఏనుగు నర్సింహా రెడ్డి, పట్నం మోహనరెడ్డి,ఎంకెపల్లి మాణిక్యం,అల్లవాడ రజినీకాంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఏనుగు మహేందర్రెడ్డి ,మన్నె మహేందర్, ప్రవీణ్, నగేష్, మహేందర్, శివ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో ప్రత్యేక హోమాలు





**అల్వాల్ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) :** ప్రపంచంలోనే అరుదైన మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం, కానాజీ గూడ లో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయక మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి సుప్రభాత సేవ ,విశేష అభిషేకాలు, ప్రత్యేక హోమాలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి . దర్బారు సేవలో బుధ ,శుక్ర, ఆదివారం ఆలయ అన్నదాన ట్రస్ట్ కు మరియు భూదాన యజ్ఞంలో పాల్గొన్న వారి పేర్లు గోత్రనామాలు స్వామివారికి విన్నవించే సంప్రదాయము కొనసాగుతుందని ,ఆలయ అభివృద్ధికి భక్తుల సహాయ సహకారాలు ఎంతైనా అవసరమని ,భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి ,అన్నప్రసాద వితరణ లో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ లక్ష్యం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి





**శామీర్ పేట్, ఫిబ్రవరి 18,(ప్రజాజ్యోతి) :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.ఇటీవల మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోనీ 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా వారి సతీమణి పెద్దిరెడ్డి శ్రీలత పోటీచేసి కౌన్సిలర్‌గా గెలుపొందడంతో సత్వరమే ప్రజా సమస్యలపై ద్రుష్టి సారించారు.బుధవారం 9వ వార్డులోని మురికి కాలువను, ఎస్సీ కాలనీలోని అంగన్వాడీ స్కూల్ ను పరిశీలించారు. వార్డులోని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. 9వ వార్డులో మౌళిక సదుపాయాలు, సీసీరోడ్లు, అండర్ డ్రైనేజీ, వీధి దీపాలు, త్రాగునీరు తదితర సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యతనిస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందనీ ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.మాజీ ఉప సర్పంచ్ శ్రవణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# విద్యారంగం బలోపేతానికి రేషన్లైజేషన్ 25 జీవో సవరణ చేయాలి

- ప్రాథమిక పాఠశాలల్లో 60 మంది విద్యార్థులకు 5 పిఎస్ హెచ్ఎం పోస్టు ఇవ్వాలి : రాష్ట్ర అధ్యక్షులు
- విద్యారంగంలో ప్రాథమిక పాఠశాలలే మూల స్తంభాలు-- మండల విద్యాధికారి



**పరిగి, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి) :** విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు, విద్యారంగం బలోపేతానికి రేషన్లైజేషన్ 25 జీవో సవరణ చేసి ప్రాథమిక పాఠశాలలో 60 మంది విద్యార్థులకు 5 మంది సెకండ్ గ్రేట్ టీచర్లు ఒక పిఎస్ హెచ్ఎం పోస్టును కేటాయించి సర్దుబాటు చేయాలని రాష్ట్ర ప్రాథమిక ఉపాధ్యాయుల అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర సంఘం (పిఎస్ హెచ్ఎంఏ టీజీ) అధ్యక్షులు మురళీధర్ గౌడ్ అన్నారు. బుధవారం పరిగి విద్యా వనరుల కేంద్రంలో రాష్ట్ర సంఘం డైరీలను క్యాలెండర్లను మండల విద్యాధికారి ఏం గోపాల్ తో కలిసి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గజిటెడ్ హెడ్మాస్టర్ ల తర్వాత స్థానంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్యాడర్ ఉండే విధంగా చూడాలని అన్నారు. పరిగి మండల విద్యాధికారి ఏం గోపాల్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో, ప్రాథమిక పాఠశాలలే మూల స్తంభాలని విద్యార్థినీ విద్యార్థుల బంగారు భవిష్యత్తు ప్రాథమిక పాఠశాలల లోనే రూపు దిద్దుకుని బలోపేతం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి ఉస్మాన్ అలీ, వికారాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు సి రామాంజనేయులు, పిఆర్టియు పరిగి మండల అధ్యక్షులు డి బుగ్గయ్య, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్స్ నర్సమ్మ, జయరాం, లింగయ్య, ఉపాధ్యాయులు మొగులయ్య, పాండు, ఎంఆర్సి సిబ్బంది మోహన్, శ్రీశైలం, శేఖర్ పాల్గొన్నారు.

# హయత్ నగర్ అస్తిత్వాన్ని కాపాడుకుందాం

తెలంగాణ తెలుగు యువత అధికార ప్రతినిధి సింగిరెడ్డి మురళీధర్‌రెడ్డి



**అబ్దుల్లా ఫిబ్రవరి18(ప్రజా జ్యోతి) :** దేదీప్య మానంగా వెలిగి 400 ఏండ్ల చరిత్ర కలిగిన హయత్ నగర్ అస్తిత్వాన్ని కాపాడుకుందామని తెలంగాణ తెలుగు యువత అధికార ప్రతినిధి సింగిరెడ్డి మురళీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం హయత్ నగర్‌లో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో చరిత్ర ఉన్న హయత్ నగర్ ప్రాంతం అస్తిత్వాన్ని కోల్పోయే ప్రమాదంలో పడిందని అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే తాలూకాగా తరువాత అతిపెద్ద మండలంగా పేరుగాంచిన హయత్ నగర్ ఇప్పుడు రెండు గ్రామాలకే పరిమితమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాశీ వికారాబాద్, తాండూరు, చేవెళ్ల, మల్కాజిగిరి వంటి ప్రాంతాలకు సేవలందించిన హయత్ నగర్ అని గుర్తు చేశారు. జీహెచ్ఎంసీలోనే అతిపెద్ద డివిజన్ గా పేరున్న హయత్ నగర్‌న డివిజన్ ను విభజన తర్వాత మరింత దిగదార్చారని, హయత్ నగర్ పేరుతో ఉన్న సర్కిల్ కార్యాలయాన్ని బీ.ఎన్.రెడ్డి నగర్‌లో ఏర్పాటు చేయడమేంటని ప్రశ్నించారు. మండల పరిషత్ కార్యాలయం, మండల ఎడ్యుకేషన్ ఆఫీస్‌తో పాటు వివిధ కార్యాలయాలు ఇక్కడే ఉన్నా, డివిజన్ కార్యాలయాన్ని స్థానికంగా ఏర్పాటు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సువిశాలమైన ప్రాంతంగా ఉన్న మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోనే హయత్ నగర్, నాగోల్ డివిజన్ కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు.అంతేకాకుండా సబ్ రిజిస్టర్ కార్యాలయం హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌ను సైతం ఇక్కడే ఏర్పాటు చేసేందుకు అనువుగా ఉంటుందని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకుని ఏండ్ల నాటి చరిత్ర కలిగిన హయత్ నగర్ ఆస్తిత్వాన్ని కాపాడాలని కోరారు. హయత్ నగర్ డివిజన్ కార్యాలయాన్ని తరలించకుండా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఏకం కావాలని సింగిరెడ్డి మురళీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# రంజాన్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి





– అనుమానాస్పద కార్యకలాపాలు చేపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి
– బాలానగర్ జోన్ డీసీపీ రీతిరాజ్

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) :** రంజాన్ పండుగను ప్రతి ఒక్క ముస్లిం సోదరులు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని బాలనగర్ జోన్ డీసీపీ రీతిరాజ్ అన్నారు. రంజాన్ మాసాన్ని దృష్టిలో ఉంచుకుని కూకట్‌పల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ కే వి సుబ్బారావు ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలు, యువతతో నిర్వహించిన సమావేశానికి బాలానగర్ డీసీపీ రితి రాజ్ ఐపీస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో పవిత్ర మాసంలో మత సామరస్యం, శాంతి, పరస్పర సహకారాన్ని కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను డీసీపీ రితి రాజ్ నొక్కిచెప్పారు. ప్రార్థనలు, రంజాన్ ఉత్సవాలు సజావుగా జరిగేలా చూసుకోవడంలో పోలీసులకు పూర్తి మద్దతు ఇవ్వాలని సమాజ సభ్యులను కూడా అభ్యర్థించారు. మసీదులు, ప్రార్థనా స్థలాల వద్ద భద్రతా ఏర్పాట్లు, గరిష్ఠ ప్రార్థన సమయాల్లో ట్రాఫిక్ నిర్వహణ, శాంతిభద్రతలను కాపాడటం గురించి చర్చలు జరిగాయి. పెద్దలు, యువత పోలీసులకు తమ సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. కూకట్‌పల్లి పోలీసులు తీసుకున్న చురుకైన చొరవను అభినందించారు. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాల గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సోషల్ మీడియాలో పుకార్లు వ్యాప్తి చేయకుండా ఉండాలని, ట్రాఫిక్, భద్రతా మార్గదర్శకాలను పాటించాలని డీసీపీ రితిరాజ్ ప్రజలకు సూచించారు.

బోర్డును వెంటనే రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్‌లో

# విలీనం చేయాలి ఎమ్మెల్యే శ్రీగణేష్




బోర్డు సమావేశాన్ని బహిష్కరించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే

**బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్ ప్రాంత ప్రజల హక్కులను కాలరాస్తూ గత ఆరు సంవత్సరాలుగా ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ వ్యవస్థతో పాలన కొనసాగిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం కంటోన్మెంట్ బోర్డు సమావేశాన్ని బహిష్కరించారు.నామినేటెడ్ సభ్యురాలి ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన బోర్డు మీటింగ్‌కు హాజరైన ఎమ్మెల్యే, అనంతరం నిరసన తెలుపుతూ సమావేశం నుంచి బయటకు వచ్చారు. మీడియాతో మాట్లాడుతూ కంటోన్మెంట్ మెర్జర్ మూవ్‌మెంట్ నినాదంతో ప్రాంత అభివృద్ధి కోసం ఇటీవల ఎనిమిది రోజుల పాటు రిలే నిరాహార దీక్ష నిర్వహించానని తెలిపారు. ఆ దీక్షకు ప్రజలు విస్తృత మద్దతు తెలిపారని, స్వచ్ఛందంగా పాల్గొన్నారని చెప్పారు.దీక్ష అనంతరం మేధావులు, కాలనీల పెద్దలు, బస్తీల ప్రతినిధులు, కవులు, కళాకారులతో సమావేశమై వారి అభిప్రాయాలను సేకరించామని, కంటోన్మెంట్ మెర్జర్ కోసం జేఏసీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ ఉద్యమాన్ని వివిధ రూపాల్లో కొనసాగిస్తామని స్పష్టం చేశారు.బుధవారం బోర్డు కార్యాలయంలో బ్రిగేడియర్ రాజీవ్‌ను కలిసి కంటోన్మెంట్ ప్రాంత ప్రజల ఆకాంక్ష అయిన మెర్జర్ డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం, రక్షణ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరినట్లు తెలిపారు. ప్రజల ప్రాథమిక హక్కైన ఓటు హక్కు పునరుద్ధరించాలంటే బోర్డును వెంటనే రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# సెక్రటేరియట్‌లో ఇందిరమ్మ ఇళ్ల సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 18. (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ నగరంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికతో పాటు రెండు పడకల గదుల ఇండ్ల నిర్మాణాల పురోగతిపై బుధవారం రాష్ట్ర సెక్రటేరియట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు.రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖలు, హైదరాబాద్ ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు.సమీక్ష సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో పేద ప్రజలు అధికంగా ఉన్నందున, ఇందిరమ్మ ఇళ్లు, రెండు బెడ్‌రూం ఇళ్లను అత్యధికంగా కేటాయించాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజహరుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్, కలెక్టర్ దాసరి హరి చందన, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, హౌసింగ్ పీడీ అశోక్ చక్రవర్తి తదితర అధికారులు పాల్గొన్నారు.

# సయ్యద్‌పల్లి గ్రామంలో ఆర్ఆర్ఆర్ భూ సేకరణకు నేడు గ్రామసభ

**పరిగి, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) :** రేడీయల్ రింగ్ రోడ్ నిర్మాణానికి సంబంధించిన భూ సేకరణ కు పరిగి మండలంలోని సయ్యద్‌పల్లి గ్రామంలో నేడు (ఫిబ్రవరి 19) గ్రామసభ సమావేశం నిర్వహించనున్నట్లు తహసిల్దార్ తెలిపారు. ఆర్ఆర్ఆర్ రహదారి సయ్యద్‌పల్లి రెవెన్యూ గ్రామం గుండా వెళ్లనున్న నేపథ్యంలో, సంబంధిత భూయజమానుల అభిప్రాయాలను తెలుసుకోవడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు జిల్లా అలాగే మండల రెవెన్యూ అధికారులు గ్రామానికి చేరుకుని భూయజమానులతో చర్చలు జరపనున్నారు. ఈ మేరకు గ్రామపంచాయతీ భవనం వద్ద ఉదయం 10:30 గంటలకు నిర్వహించబడే గ్రామసభకు సయ్యద్‌పల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో భూములు ఉన్న భూయజమానులు తప్పనిసరిగా హాజరై తమ అభిప్రాయాలు వెల్లడించాలని అధికారులు కోరారు. భూ సేకరణ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగేందుకు ప్రజల సహకారం అవసరమని తహసిల్దార్ విజ్ఞప్తి చేశారు.

# నాడు డ్రైవర్ నేడు కార్పొరేషన్ మేయర్

- సిపిఐ పార్టీలోనే కష్టపడే శ్రేణులకు సముచిత స్థానం
- ఎమ్మెల్యే కూనంనేని మర్యాదపూర్వకంగా కలుసుకున్న సిపిఐ నాయకులు





**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పార్టీలో కష్ట పడి పని చేసే వారికి పార్టీ నాయకత్వం తగిన గుర్తింపు ఇస్తుంది అనేందుకు ఇటీవల జరిగిన కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలే ఉదాహరణ అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి అన్నారు. సిపిఐ రాష్ట్ర పార్టీ కార్యాలయం మగ్దూమ్ భవన్‌లో కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల యాదిరెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ పార్టీ విజయ దుందుభి మ్రోగించిందని, సాధారణ ఆటో డ్రైవర్ గా జీవితం గడిపిన మూడు గణేష్ ను కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్‌గా పీఠం ఎక్కించిన ఘనత కూనంనేని సాంబశివరావుకే దక్కుతుందన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ జెండా ఎగరవేయడంతో సిపిఐ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం మొలకెత్తిందన్నారు.

# వనస్థలిపురం గ్రీన్ సిటీ కాలనీలో దారుణం

– రెండో పెళ్లి చేసుకుందని మాజీ భార్యను కిరాతకంగా చంపిన మాజీ భర్త
– పోలీస్ అదుపులో నిందితుడు మహేష్





**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** వనస్థలిపురం గ్రీన్ సిటీ కాలనీలో అతి దారుణం చోటుచేసుకుంది బుధవారం మధ్యాహ్నం సమయంలో గ్రీన్ సిటీలో నివసిస్తున్న సాఫ్ట్వేర్ ఇంజనీర్ సునీత అతి దారుణంగా కత్తిపోట్లకు బలైపోయింది సునీత తన మొదటి భర్తకు విడాకులు ఇచ్చి రెండవ వివాహం చేస్తుందని అక్కస్సుతో మహేష్ ఈ ఘాతకానికి పాల్పడినట్లుగా తెలుస్తుంది మహేష్ విదేశాలలో సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు వీరు ఇరువురుకి ఐదేళ్ల క్రితం వివాహం జరిగింది వీళ్ళ ఇద్దరి మధ్యన మనస్పర్ధలు రావడంతో చట్టబద్ధంగా విడాకులు తీసుకోవ డం జరిగింది అనంతరం సునీత మరో వివాహం చేసుకోవడంతో జీవించుకోలేని మహేష్ ఆమెపై కత్తులతో అతి కిరాతంగా దాడి చేసి పక్కనే ఉన్నటువంటి పూలకుండితో తల పగలగొట్టి హత్య చేశాడు ఈ సంఘటన జరిగిన వెంటనే పోలీసులు చేరుకొని మహేష్ ని అదుపులోకి తీసుకున్నారు.



# జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 17( ప్రజాజ్యోతి ) జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఈ సమావేశానికి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నదులపై చెక్ డ్యాములు నిర్మించినచోట భద్రత దృశ్య డ్యాముకు ఎగువన, దిగువన 300 మీటర్ల వరకు ఇసుక






తోడడం నిషేధమని, అధికారులు ఎప్పటికప్పుడు ఈ అంశాన్ని పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా పరిధిలోని నదీ ప్రవాహాలకు సంబంధించి సరిహద్దులను పక్కాగా గుర్తించాలని, రికార్డు చేయాలని సూచించారు. ఇరిగేషన్, రెవిన్యూ, ఆర్.డబ్ల్యూ.ఎస్, టిజిఎండిసి, పోలీస్ అధికారులు సమన్వయంతో ఇసుక రీచ్ లను తనిఖీ చేయాలని అన్నారు. ఇసుక వాహనం ఆన్లైన్ పోర్టల్ లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక కేటాయింపు పై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రౌండ్ వాటర్ డిడి శ్యాంప్రసాద్ నాయక్, డిపిఓ జగదీశ్వర్, జిల్లా జియాలజిస్ట్ ప్రసన్న, డి ఈ ఈ రాజేందర్, డిప్యూటీ డిఈ వేణుగోపాల్, మైండ్స్ ఏడి రాఘవరెడ్డి, టీజీఎండిసి పిడి శ్రీనివాస్, డిప్యూటీ ఈఈ రవి, ఆర్ఓ కనుక జ్యోతి పాల్గొన్నారు.

## మున్సిపల్ నూతన చైర్మన్ కి కార్మిక సంఘం నాయకులు సన్మానం

మెట్ పల్లి, ఫిబ్రవరి 18,(ప్రజా జ్యోతి): నూతనంగా ఎన్నికైన మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి కి మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కి మున్సిపల్ కార్మిక సంఘం సభ్యులు మరియు అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్



ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి పూల బొకే ఇవ్వడం జరిగింది. మరియు మూడవ వార్డు కౌన్సిలర్ బత్తుల నరేష్ కి 13వ వార్డు కౌన్సిలర్ గుడి కందుల అజయ్ కి సన్మానించడం జరిగింది., అనంతరం వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన చైర్మన్ మా కార్మికుల సమస్యలు ఏదైనా ఉంటే పరిష్కరించాలన్నారు పట్టణ అభివృద్ధికి మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి కార్మికుల పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లంక శ్రీకాంత్ మధురమ్మ, అనిల్, ఏఐటీయూసీ కార్యదర్శి ఎండి ఉస్మాన్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రిపోర్టర్ టు మున్సిపల్ కౌన్సిలర్

### మాసుల ప్రవీణ్‌కు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

మెట్‌పల్లి, ఫిబ్రవరి 18,(ప్రజా జ్యోతి): మున్సిపల్ ఎన్నికల్లో 20వ వార్డు నుంచి కౌన్సిలర్‌గా విజయం సాధించిన టీయూడబ్ల్యూజే ఐజేయు మెట్‌పల్లి గౌరవాధ్యక్షుడు మాసుల ప్రవీణ్‌కు ప్రెస్ క్లబ్ సభ్యులు బుధవారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. పూలమాలలతో, శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. జర్నలిస్టుల వర్గానికి చెందిన వ్యక్తి ప్రజాప్రతినిధిగా ఎన్నిక కావడం గర్వకారణమని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పాలన అందించాలని సూచించారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు మెట్‌పల్లి అధ్యక్షుడు డా. బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్, జిల్లా



కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్, క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్, యానం రాకేష్, రఫీ ఉల్లా, సోహెల్, హైమద్, ముత్యాల రమేష్, ఓంకారి శ్రీనివాస్, బొల్లం రాజు, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్, సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏసమేని గణేష్, ఎండి అభిద్, శశి కుమారు, అమ్ముల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నాచుపల్లిలో పూడికతీత పనులు

కొడిమ్యాల,ఫిబ్రవరి 18,(ప్రజాజ్యోతి): మండలంలోని నాచుపల్లి గ్రామంలో బుధవారం మాసముద్రం నుండి గ్రామంలోని బీరప్ప వాడ,ఎస్సి కాలనీ(దొంగలమర్రి రోడ్) బోరింగ్ వరకు పూడికతీత మరియు కాలనీలో డ్రైనేజి పారిశుద్ధ్య పనులు




ప్రారంభించినట్లు సర్పంచ్ బొడ్డెల్లి నాగమణి తెలిపారు.కాలువలో పూడిక పెరగడంతో నీటి పారుదల మందగించిన నేపథ్యంలో యంత్రాల సహాయంతో పనులు చేపట్టినట్లు తెలిపారు. బొడ్డెల్లి భరత్,ఇరికి మహేష్,వార్డ్ మెంబర్ గాజుల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను గృహప్రవేశాలకు రెడీ చేయండి..

### మార్చి 31 వరకు నిర్మాణ పనులన్నీ పూర్తి చేయాలి
### డబుల్ బెడ్ రూమ్ లను లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోండి..
### రాష్ట్ర గృహనిర్మాణ శాఖ కార్యదర్శి, హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి గౌతమ్..
### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 17( ప్రజాజ్యోతి ) ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి దశలో ప్రారంభించిన పనులన్నింటినీ మార్చి 31 లోగా పూర్తిచేసుకునేలా చూడాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి, హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి గౌతమ్ అధికారులను



ఆదేశించారు. ఈ మేరకు ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసి లబ్ధిదారులు సంబురంగా గృహప్రవేశాలు జరుపుకునేలా ఇండ్లను రెడీ చేసి ఇవ్వాలని సూచించారు. బుధవారం కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూరు కోతి రాంపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ప్రగతిని క్షేత్రస్థాయిలో ఎండి గౌతం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి పర్యవేక్షించారు. ఇండ్ల నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. లబ్ధిదారులతో ఎండి స్వయంగా మాట్లాడారు. ఇంటి నిర్మాణ పనులకు ఎంత ఖర్చయింది.. ఎలా పనులు చేయిస్తున్నారు.. ఇసుక.. ఇటుక..కంకర కు ఎంత ధర చెల్లిస్తున్నారు.. బిల్లులు సకాలంలో వస్తున్నాయా.. నిర్మాణ పనుల్లో ఏమైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా ఇప్పటివరకు పనులకు ఎంత ఖర్చు చేశారు.. పనులను ఏ విధంగా చేస్తున్నారు అని సమగ్రంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు అన్ని వివరాలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేయడంతో హ్యాపీగా ఫీల్ అవుతున్నామని వారు ఎండికి వివరించారు. సొంటి కల నెరవేరుతున్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎండి గౌతమ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లులు లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు చెల్లించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ పెండింగ్లో పెట్టవద్దని పనులు మరింత



వేగవంతంగా జరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మొదటి దశలో ప్రారంభించిన ఇండ్ల తుది పనులు మార్చి 31పూర్తి కావాల్సిందేనని పేర్కొన్నారు. పనులకు సంబంధించి ఎక్కడా జాప్యం జరగవద్దని అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా ఇసుక ఇటుక సిమెంటు కొంత చౌక ధరల్లో లభించేలా అధికారులు డీలర్లు నిర్వాహకులతో మాట్లాడాలని ఆదేశించారు. కొంత ధర తగ్గడం వల్ల లబ్ధిదారులకు చేయూతనందించినట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు. దగ్గర్లో ఉన్న ఇసుక క్వారీల నుంచి ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక సరఫరా చేసేలా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. కరీంనగర్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రోగ్రెస్ చాలా బాగుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో పాటు అధికారులను అభినందించారు. బిల్లులు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులకు వారం పదవులకు ఒకసారి బిల్లులు చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. ఆ తర్వాత కరీంనగర్ లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో ఎండి గౌతమ్ సమావేశమయ్యారు. వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రెడీ చేసి లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇంకేమైనా పనులు పెండింగ్లో ఉంటే వాటిని పూర్తి చేయాలని పేర్కొన్నారు.

ఆయా కార్యక్రమాల్లో హౌసింగ్ పీడీ శ్రీనివాస్ ఆర్ అండ్ బి ఈఈ నరసింహ చారి తిమ్మాపూర్ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డితో పాటు హౌసింగ్ అధికారులు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు

సుల్తానాబాద్ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) విద్యార్థులు క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని చింతకుంట విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్




కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

ఇంటర్మీడియట్ దశ విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించే కీలక సమయమని, సరైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని ముందుకు సాగాలని సూచించారు. యువత దురలవాట్లకు లోనుకాకుండా క్రమశిక్షణతో మెలిగి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. తాను ఈ కళాశాల పూర్వ విద్యార్థినేనని, రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

హైస్కూల్‌కు పక్కా భవనం నిర్మాణ పనులు త్వరలో పూర్తవుతాయని చెప్పారు.

సుల్తానాబాద్‌లోని మహాత్మ జ్యోతిబా పూలే మహిళా డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మాణం కోసం నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమితో పాటు రూ.15 కోట్ల నిధులు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన ఫ్యాకల్టీ అందుబాటులో ఉందని, విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను కలిసి కోరనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ చైర్మన్ ప్రకాష్‌రావు, ప్రిన్సిపాల్, డీఐఈఓ, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిందితుడికి 5 ఏళ్ల జైలు శిక్ష

### - రూ.4 వేల జరిమానా
### - బాధితురాలికి రూ.3 లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశం

ఎన్టీపీసీ, (ప్రజాజ్యోతి), ఫిబ్రవరి 18: గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2015లో నమోదైన మోసం, దళితులపై దౌర్జన్యానికి సంబంధించిన కేసులో నిందితుడికి కోర్టు ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.4 వేల జరిమానా విధించింది. అదనంగా బాధితురాలికి రూ.3 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. గోదావరిఖని నివాసి ముత్యాల సుదర్శన్ (తండ్రి లింగయ్య)పై భారతీయ శిక్షాస్మృతి సెక్షన్లు 493, 496తో పాటు ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నివారణ) చట్టంలోని సెక్షన్లు 3(1)(x), 3(2)(v) కింద కేసు నమోదు చేశారు. ఈ కేసు క్రైం నంబర్ 285/2015గా నమోదు కాగా, అనంతరం సెషన్స్ కేసు నంబర్ 74/2017గా కరీంనగర్ జిల్లా 3వ అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయస్థానం, ప్రత్యేక ఎస్సీ/ఎస్టీ కేసుల విచారణ కోర్టులో విచారణకు వచ్చింది. విచారణ అనంతరం గౌరవ న్యాయమూర్తి ఏ.నీరజ నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ ఐదు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.4 వేల జరిమానా విధించారు. బాధితురాలికి రూ.3 లక్షల నష్టపరిహారం చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు. ఘటన వివరాలు ఇలా...

ఎఫ్‌సీఐ రామగుండం ప్రాంతానికి చెందిన గంగారపు శారదాదేవి (తండ్రి నరసయ్య, కులం మాదిగ)కు 2008లో అడ్డగుంటపల్లి, గోదావరిఖనికి చెందిన ముత్యాల సుదర్శన్‌తో పరిచయం ఏర్పడింది. 2010లో ఆమెను పెళ్లి చేసుకుంటానని, ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి డబ్బులు తీసుకున్నాడు. అనంతరం కొన్నేళ్లకు ఆమెను గర్భవతిని చేసి, "నీకు నాకు సంబంధం లేదు. నువ్వు మాదిగ కులస్తురాలివి" అంటూ ఆమెను, ఆమె కుటుంబ సభ్యులను దూషించి మోసం చేశాడని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

దీనిపై గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అప్పటి దర్యాప్తు అధికారి ఎస్. మల్లారెడ్డి (ప్రస్తుతం అదనపు ఉప పోలీస్ కమిషనర్, సైబర్ క్రైమ్, హైదరాబాద్)గా వ్యవహరించారు. కోర్టులో ప్రభుత్వ తరఫున అదనపు ప్రజాప్రతినిధి న్యాయవాది కోలా ఝాన్సీ వాదనలు వినిపించారు. సమన్వయ అధికారిగా ఇంద్రసేనారెడ్డి (ఇన్‌స్పెక్టర్), సంబంధాధికారిగా తిరుపతి రావు (సహాయ ఉప ఇన్‌స్పెక్టర్), కేసు నిర్వహణ అధికారిగా మహేందర్ (పోలీస్ కానిస్టేబుల్) విధులు నిర్వర్తించారు.

పోలీసులు సమగ్ర దర్యాప్తు నిర్వహించి పక్కా సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించడంతో నిందితుడికి శిక్ష ఖరారు కావడంలో అభియోగ వాదన బృందం కీలక పాత్ర పోషించింది. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సంబంధిత అధికారులను అభినందించారు.

## ఆనూర్ గ్రామంలో ఉజ్వల పథకం కింద ఉచిత వంటగ్యాస్ సిలిండర్ల పంపిణీ

ముస్తాబాద్, ఫిబ్రవరి 18 ( ప్రజా జ్యోతి ): ముస్తాబాద్ మండలంలోని ఆనూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సౌల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద లబ్ధిదారులకు వంటగ్యాస్ సిలిండర్లు మరియు స్టవ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సౌల క్రాంతి కుమార్ మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రతి కుటుంబానికి ఉచితంగా వంటగ్యాస్ సిలిండర్లు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేద కుటుంబాల మహిళలకు పొగరహిత వంట సౌకర్యం కల్పించడం ఈ పథక ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులందరికీ ఈ పథకం ప్రయోజనం చేకూరేలా కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క దాసరి రవి, ఉపసర్పంచ్ రాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు



గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమం సాదరంగా మరియు ఉత్సాహభరితంగా జరిగింది.

## సీఎం కప్ రాష్ట్ర స్థాయి లాంగ్ జంప్ పోటీలకు ఎంపికైన విద్యార్థి

ముస్తాబాద్, ఫిబ్రవరి 18 ( ప్రజా జ్యోతి ): ముస్తాబాద్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పోతుగల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి డి. రామ్ చరణ్, రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయిలో నిర్వహించిన ముఖ్యమంత్రి కప్ క్రీడా పోటీలలో లాంగ్ జంప్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు తడకల శ్యాంసుందర్ మాట్లాడుతూ, రామ్ చరణ్ ప్రతిభ, క్రమశిక్షణ, కృషి ఫలితంగానే ఈ విజయాన్ని సాధించాడని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురభి రాధాకిషన్ రావు, గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్, ఉపసర్పంచ్ కోలా కృష్ణ, వార్డు సభ్యులు, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్థులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా రామ్ చరణ్ విజయం సాధించి పాఠశాలకు, గ్రామానికి మరింత గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.



## ముచ్చర్ల గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికులకు శానిటైజర్ పంపిణీ

గంభీరావుపేట ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) : గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలోని గ్రామపంచాయతీలో పని చేస్తున్న పారిశుద్ధ కార్మికులకు బుధవారం రోజున గ్రామ పచాయతీ ఆవరణలో సర్పంచ్ నక్క ప్రశాంత్ మరియు పలకవర్గ సభ్యులతో కలిసి.




సబ్బులు, సరుపులు కొబ్బరి నూనె, షాంపులు డెటాల్ మొదలగు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ కొల రాజు వార్డ్ సభ్యులు గొండ్లే తిరుపతి, గాడిచర్ల రాకేష్, అవునూరి కృష్ణ, గాధం శ్రీ విద్య తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ సుమలత గంగారెడ్డిని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

చొప్పదండి, ఫిబ్రవరి 18 ( ప్రజా జ్యోతి): చొప్పదండి పట్టణంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సంపత్ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్ గా భారీ మెజార్టీతో గెలుపొందిన



సుమలతగంగారెడ్డిని బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గంగారెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షంగా పట్టణంలోని ప్రజా సమస్యల పరిష్కారంకై నిరంతరం పోరాడుతామని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,మాచర్ల సౌజన్యవినయ్ కుమార్, నలుమాచు రామక్రిష్ణ, కొత్తూరి మహేష్, మంద నర్సయ్య, లోక రాజేశ్వర్ రెడ్డి, వెల్మ నాగిరెడ్డి, సీపెల్లి గంగయ్య, కొక్కుల రామ్మోహన్, గుండేటి రాజారమేష్, బీసవేని రాజశేఖర్ గౌడ్, ముద్దం కుమార్, చొక్కల్ల తిరుపతి, భైర కన్నా, సత్తు నర్సయ్య, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు ఎంపిక....

సుల్తానాబాద్,ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లోకల్ టు గ్లోబల్ అనే నినాదంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలకు



సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారు.టేబుల్ టెన్నిస్ బాలికల విభాగంలో ఈ వర్షిత, సిహెచ్ ఖుషి,కే మనస్విని, ఎస్ సాత్విక, బాలుర విభాగంలో బి మణికంఠ, ఎండి అష్రఫ్, ఎస్ సృజన్, ఏం సహర్ష ఎంపిక కాగా వాలీబాల్ బాలుర విభాగంలో ఎం అక్షిత్ కుమార్, బాలికల విభాగంలో డి ప్రియదర్శిని, కే లాస్య, ఫుట్బాల్ బాలుర విభాగంలో హార్దిక్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. వారు మాట్లాడుతూ "క్రీడలతో శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని,విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో నూ రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ శివ సతీష్ మమత విద్యార్థులు పాల్గొన్నారు.


## జేఈఈ ఫలితాల్లో సైనిక్ విద్యార్థుల ప్రతిభ




చొప్పదండి, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి): జె ఈ ఈ మెయిన్స్ 2026 ఫలితాల్లో చెప్పాలని మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కళాశాలలో మొత్తం 48 మంది విద్యార్థులు మెయిన్స్ ఎంట్రన్స్ పరీక్ష వ్రాయగా 7 మంది విద్యార్థులు జె ఈ ఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారు. వీరికి నెట్ ఐఐటి జిఎఫ్టిఐ లలో సీట్లు లభిస్తాయి.ఉత్తమ ఫలితాలు సాధించినందుకు విద్యార్థులు రాఘవ, వెంకటేష్, భాను కుమార్, మహి వర్షిత్, వినయ్ ,యశ్వంత్, సాయిచరణ్ లను కళాశాల డైరెక్టర్ రాజదత్త, ప్రిన్సిపాల్ లింగయ్య అభినందించారు.

## అర్నకొండ జెడ్పిహెచ్ఎస్ లో విద్యార్థులకు హెల్త్ చెకప్

చొప్పదండి, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి): చొప్పదండి మండలం అర్నకొండ జడ్పీహెచ్ఎస్ లో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ వైద్యులు సురేష్, ప్రతిభ ఆధ్వర్యంలో పాఠశాలలోని 130 మంది విద్యార్థులకు టోటల్ హెల్త్ చెకప్ నిర్వహించారు. విద్యార్థుల హిమోగ్లోబిన్ పర్సంటేజ్, బి.పి, షుగర్, తదితర పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు తగిన సూచనలు చేశారు. గతంలో డెంటల్ చెక్అప్ చేసి అవస



రమైన విద్యార్థులను కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ చేయించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షిత్ మాట్లాడుతూ ప్రభుత్వము పాఠశాల విద్యార్థుల చదువు, మధ్యాహ్నం భోజనం మాత్రమే కాకుండా వారి ఆరోగ్యము పట్ల చేపడుతున్నటువంటి చర్యలు పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ రాజశేఖర్, ఏఎన్ఎం త్రివేణి, ఆశా వర్కర్లు వనిత ,స్వప్న ఉపాధ్యాయులు లక్ష్మణ్ కుమార్, రాజమౌళి,గంగాధర్ వెంకటేశ్వరరావు,ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో అలరించిన అలనాటి చింతామణి నాటకం





**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** మహా శివ రాత్రి పర్వదిన సందర్భంగా మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో, తెలంగాణ బాషాసాంస్కృతిక మరియు సంగీత నాటక అకాడమీ వారి సౌజన్యముతో శ్రీ గణపతి సర్దార్ జమలాపురం కేశవరావు కళా నాట్యమండలి జమలాపురం వారిచే చింతామణి నాటకం నుండి భవాని లవ్ సీన్ సత్య హరిచంద్ర పూర్తి నాటకాన్ని రసవంతంగా ప్రదర్శించారు. గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు వేముల వెంకటేశ్వరరావు, కర్నాటి సుధాకర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భవానిగా ముల్లంగి గాబ్రియేలు, చింతామణిగా నాగలక్ష్మి అదేవిధంగా ఒకటవ హరిశ్చంద్రునిగా రాజేశ్వరరావు, రెండవ హరిశ్చంద్రునిగా బూసిరెడ్డి, మూడవ హరిశ్చంద్రునిగా రామచంద్రరావు, నాల్గవ హరిశ్చంద్రుడిగా గంగాధర్, విశ్వామిత్రునిగా రమణారావు, ఒకటవ నక్షత్రకునిగా కిషోర్ రెడ్డి, రెండవ నక్షత్రకునిగా గాబ్రియేలు, ఒకటవ చంద్రమతిగా నాగలక్ష్మి, రెండవ చంద్రమతిగా రమణి ఇంకా రాములు, నాగరాజు, ఖాదీ రావు, కాల కౌశికునిగా శేషిరెడ్డి తదితరులు అద్భుతంగా నటించారు. సంగీతం: రమణ హార్మోనియం, సాయి డోలక్, డ్రెస్ అండ్ మేకప్ భద్రారెడ్డి, మైక్ అండ్ లైటింగ్ రెడ్డి సౌండ్స్ వారు వ్యవహరించారు.

# హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ నందు పిఏడి సమస్య వచ్చిన వారికి ఎండోవ్యాస్కర్ టెక్నిక్ ద్వారా వైద్యం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం యశోద హాస్పిటల్ లో జరిగిన సమావేశంలో ఎంబిబిఎస్ , ఎంఎస్ జనరల్ సర్జరీ , డి ఎన్ బి (వసక్యూలర్ సర్జరీ ) , కన్సల్టెంట్ వసక్యూలర్ ఉ ఎందువాసక్యూలర్ సర్జన్ ఫుట్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీ కాంత్ రాజు మాట్లాడుతూ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ నందు పిఏడి సమస్య వచ్చిన వారికి అడ్వాన్స్ టెక్నాలజీ ప్రొసీజర్ తో అత్యాధునిక సదుపాయాలతో అతి తక్కువ ఖర్చుతో ఓల్డ్ క్లాస్ స్థాయిలో ఎండోవ్యాస్కర్ టెక్నిక్ ద్వారా వైద్యం అందిస్తున్నాం అన్నారు . ఈ ప్రొసీజర్ ను నిడిల్ పంచర్ ద్వారా జస్ట్ వైర్లు పాస్ చేస్తారు ఎక్కడ కూడా ఒక్క కోత కూడా కనబడదు ఎటువంటి మత్తుమందు ఇవ్వకుండా పేషంట్ స్పృహలో ఉన్నప్పుడే చేస్తారన్నారు . ఆ తర్వాతకి యధా విధంగా అన్ని పనులు చేసుకోవచ్చు అని తెలిపారు. కాళ్లకు సంబంధించిన ఫిజికల్ యాక్టివిటీ వ్యాయామం చేయడం ,దుమ్మపానం , మద్యపానాలకు దూరంగా ఉండటం వల్ల ఆపరేషన్ ద్వారా వచ్చే ఫలితాన్ని ఎక్కువకాలం అనుభవించగలరని పేర్కొన్నారు . యశోద హాస్పిటల్ హైటెక్ సిటీలో స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఉండటం వల్ల ఇప్పటివరకు ప్రతి నెల సుమారు 100 నుంచి 150 మంది పేషెంట్లను రికవరీ చేసి పంపిస్తున్నామన్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరికి షుగరు కంపల్సరిగా ఉంటుందని షుగర్ ఉండే వంద మందిలో 30 మందికి పెరిఫెరల్ అరటీరియల్ డిసైజ్ (పిఏడి) సమస్య ఉంటుందన్నారు . ఈ సమస్య వచ్చిన వారిలో మూడు రకాల సింటమ్స్ చూపిస్తుంది . ఫస్ట్ ది నడిచేటప్పుడు పిక్కలు బాగా పట్టుకుని భరించరని నొప్పితో ఏటువంటి పని చేసుకోలేరు ,రెండవది పాదాలలో భరించరాన్ని నొప్పుతో నిద్ర పట్టక మనిషి ఆత్మహత్య చేసుకోవాలనే స్థితిలో ఉంటాడు , మూడవది మానని గాయాలు కాళ్లలో అవడం , కాళ్లలో ఒక భాగం నల్లగా మారడం ,కుళ్ళిపోవడం ,దుర్వాసన రావడం వంటి లక్షణాలు ఉంటాయి . అలా ఉన్నప్పుడు వెంటనే వాస్కులర్ సర్జన్ డాక్టర్ ను కలిసి సలహా సూచనలు తీసుకోవాలన్నారు .వ్యాధి లక్షణాలను పరిగణనలోకి తీసుకుని అవసరాన్ని బట్టి డాప్లర్ టెస్ట్ , సిటీ యాంజియోగ్రామ్ టెస్టు లు చేపించుకోవడం ద్వారా వ్యాధి తీవ్రత బయటపడుతుందన్నారు .ఈ వ్యాధిని సీరియస్గా తీసుకుని వీళ్ళైంతవరకు చికిత్స చేయించుకోవాలని సూచించారు .ఒకేసారి రెండు కాళ్ళకు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు . ఇది ఎక్కువగా తంబాకు , సిగరెటు , మద్యపానం తీసుకునే వారికి మరియు ఉబకాయం ఉన్న వారికి ఈ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి అన్నారు . ఇది వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలు పోయే అవకాశం ఉంటుంది లేదా కాళ్లు గాని వేలు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు . దీనిని లెగ్ ఎటాక్ అంటారని పేర్కొన్నారు .హార్ట్ బైపాస్ సర్జరీ లేదా స్టెంట్ ఎలా వేస్తామో అదేవిధంగా కాళ్లలో బ్లాక్ అయినా రక్తనాళాలకు బైపాస్ సర్జరీ లేదా స్టెంట్ వేస్తారన్నారు . దాన్ని గుర్తించి తగిన వైద్యం అందించి కాళ్లలో తగిన రక్త సరఫరా పెంచడం ద్వారా వారి యొక్క ప్రాణాలు ,కాళ్లు , వేళ్ళు కాపాడుకోగలుగుతాం . ఎక్కువ శాతం షుగర్ పేషెంట్ కు కాళ్లకు ఒకచోట పుండు అయి దాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ సమస్యలు ఏర్పడుతుందన్నారు .ఎవరైనా హార్ట్ కు ఇంపార్టెంట్ ఇస్తారు గానీ కాళ్లకు ఇవ్వలేకపోతున్నారు అని అన్నారు . ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ హై టెక్ సిటీ మార్కెటింగ్ మేనేజర్ డి .బాలరాజు , టీం లీడర్ కే . మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైస్ చైర్మన్ ఇచ్చినందుకు వైరా ఎమ్మెల్యేకి కట్ల సంతోష్ సన్మానం



**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి** వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ గా కట్ల సంతోష్ ని, నియమించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్కి, మాజీ,తాజా జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, పువ్వాళ దుర్గాప్రసాద్ లను బుధవారం కట్ల సంతోష్ కలుసుకొని ముగ్గురు నేతలకు శాలవాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిగా ఎమ్మెల్యే సంతోష్ కి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పురపాలక ప్రజలకు నిజాయితీగా పాలన అందించాలని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాజకీయంగా ఎదగాలని సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో అగ్రభాగాన ఉంచుతానని అన్నారు. ఈ సత్కారంలో చైర్ పర్సన్ డాక్టర్ చంద్రకళ భర్త లైన్స్ క్లబ్ మాజీ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, నారపనేనిపల్లి సర్పంచ్ శిలం శేఖర్ రెడ్డి, వేముల రత్నాకర్, వాసిరెడ్డి రమేష్ తదితరులు ఉన్నారు.

# ఎస్జీటీ పోస్టుల కన్వర్షన్ ను ఉపసంహరించుకోవాలి

## – టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి :** ఉన్నత పాఠశాలలో హెచ్ఐయం, పీఈటీ పోస్టుల భర్తీ కోసం 2325 కీలకమైన ఎస్జీటీ పోస్టులను కన్వర్షన్ చేయటానికి చేసే ప్రతిపాధనలను ఉపసంహరించుకోవాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం సింగారెడ్డిపాలెం పాఠశాలలో సబ్ కమిటి సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..ఉన్నత పాఠశాలల అభివృద్ధి పేరుతో ప్రాథమిక పాఠశాలలను నిర్వీరం చేయటం తగదని అన్నారు. ప్రాథమిక పాఠశాలలను మూసివేయాలని ప్రమాదకరమైన ఆలోచనల ను ప్రభుత్వం విరమింపచేయాలని హెచ్చరించారు. జీవో నెంబర్ 25 ను వెంటనే సవరించి ప్రాథమిక పాఠశాలలో 20 మంది విద్యార్థులున్న చోట ఇద్దరు ఉపాధ్యాయులను 30 మంది ఉన్న చోట ముగ్గురు ను 30 కి పైగా ఉన్న చోట ప్రతీ తరగతి ఉపాధ్యాయుడు ను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగుల హెల్త్ స్కీమ్ లను ప్రజలలో భాగస్వామ్యమైన ఉద్యోగస్తులకు నగదు రహిత కార్పోరేట్ వైద్యం ను అందించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న డీఏ లను, పీఆర్సీ ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో మండల అధ్యక్ష. కార్యదర్శులు గోవిందరావు, రామారావు, సబ్ కమిటి సభ్యులు కోటేశ్వరరావు, చిన్నా, రవి, గణేష్, జ్యోతి, భాగ్యలక్ష్మి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భరత్ స్కూల్లో పదవ తరగతి ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్



**మధిర ప్రజా జ్యోతి** స్థానిక భరత్ స్కూల్ నందు ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ జరిగింది. ఈ కార్యక్రమంలో లిపెన్ బీమ్ రాజు హెచ్ఎం మర్లపాడు ఆధ్వర్యంలో ఐదుగురు సబ్జెక్ట్ రిసోర్స్ పర్సన్స్ శర్మ కోటా రెడ్డి పోలె సుధాకర్ , రఘు ,వచ్చి రికార్డ్స్ను వెరిఫికేషన్ చేసి రికార్డ్స్ రాసే విధానంను మెచ్చుకొని విద్యార్థులను అభినందించారు తదుపరి ఉపాధ్యాయులకు సబ్జెక్ట్స్ పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా భీమ రాజు పాఠశాల డైరెక్టర్ శీలం వెంకట రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జింకల కోటేశ్వరరావు డీన్ కటికల రవీంద్రారెడ్డి, అజీమ్, లాల్ పాషా, గణేష్ భద్రం, ప్రసాద్, త్రివేణి, వరలక్ష్మిలిపాల్గొన్నారు.

# ప్రతి పదో తరగతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కట్టుదిట్టమైన ప్రణాళిక అమలు చేయాలి

## – పదో తరగతి విద్యార్థులందరిని సమీప ప్రభుత్వ జూనియర్ కళాశాలతో అనుసంధానం చేయాలి

## – జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్





**పాల్వంచ ,కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 18,ప్రజా జ్యోతి** జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి పదో తరగతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంపు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాల పెంపు, పాఠశాలల్లో త్రాగునీటి, మరుగుదొడ్ల సౌకర్యాల మెరుగుదల తదితర అంశాలపై బుధవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అదనపు కలెక్టరు డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మితో కలిసి ఎంఈఓలు, ఏపీఎంలు, సంబంధిత శాఖల అధికారులతో జూమ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరపు ఫలితాల విశ్లేషణలో గణితం, సైన్స్, తెలుగు విషయాలలో విద్యార్థులు వెనుకబడినట్టు గమనించామని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రీ–ఫైనల్ పరీక్షల ఫలితాల ఆధారంగా చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు రెండు రోజుల్లో గుర్తించి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో మహిళా సమాఖ్య సభ్యులు కూడా విద్యార్థుల విజయంలో భాగస్వాములు కావాలని, అవసరమైతే వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు . సాయంత్రం నిర్వహించే స్టడీ అవర్స్ను వీఓఏ లు పర్యవేక్షించాలని సూచించారు. ఆకాంక్షిత విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రశ్నాపత్రాలు, పాఠ్యసామగ్రిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సిద్ధం చేసి అందించాలని తెలిపారు. బాలికలతో పోలిస్తే బాలుర ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉన్న నేపథ్యంలో వారి హాజరు శాతం పెంపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి పదో తరగతి విద్యార్థిని సమీప ప్రభుత్వ జూనియర్ కళాశాలతో అనుసంధానం చేయాలని, అందుబాటులో ఉన్న కోర్సులు, సౌకర్యాల వివరాలతో కరపత్రాలు పంపిణీ చేయాలని సూచించారు. పేద కుటుంబాల విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో చేరి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే ప్రవేశాలు పొందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకొని అవసరమైన మరమ్మత్తులు తక్షణమే పూర్తి చేయాలని అన్నారు . పదో తరగతి పరీక్షల ప్రారంభానికి ముందే అన్ని ఉన్నత పాఠశాలల్లో త్రాగునీటి సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన వివరాలను నివేదికల రూపంలో సమర్పించాలని ఆదేశించారు. బాలికల మరుగుదొడ్లు లేని పాఠశాలలు ఏవీ ఉండకూడదని స్పష్టం చేస్తూ త్రాగునీటి, మరుగుదొడ్ల మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 30 సంవత్సరాల లోపు పదో తరగతి, ఇంటర్, ఐటీఐ ఉత్తీర్ణుల వివరాలు, వారు ప్రస్తుతం నిర్వహిస్తున్న ఉపాధి/వృత్తి సమాచారంతో వీఓఏ లు సమగ్ర నివేదిక రూపొందించి సమర్పించాలని సూచించారు. నిరుద్యోగ యువతను గుర్తించి వారికి నైపుణ్య శిక్షణ కల్పించి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, విద్యాశాఖ కోఆర్డినేటర్ సతీష్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం



**సత్తుపల్లి ఫిబ్రవరి18(ప్రజా జ్యోతి)** నేడు సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ గురిజాల. లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు 9959225962 కు ఫోన్ చేసి తమ విలువైన సూచనలు,సలహాలు, ఇవ్వవలసిందిగా డిపో మేనేజర్ కోరారు. సత్తుపల్లి డిపో పరిధిలోని ప్రయాణికులు అందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరినారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష

## – 500 రూ జరిమాన



**టేకులపల్లి, ఫిబ్రవరి18, ప్రజాజ్యోతి :** మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో టేకులపల్లి మండల లచ్చ తండా గ్రామానికి చెందిన భూక్య బాలాజీ కు ఇల్లందు స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ టి. ఇంద్ర రెండు రోజుల సాధారణ జైలు శిక్ష, 500 రూపాయలు జరిమానా విధించినట్లు టేకులపల్లి ఎస్సై ఆలకుంట రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడుపుతున్న గ్రామానికి చెందిన భూక్య బాలాజీ ను పట్టుకుని బ్రీత్ అనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నాడని రిపోర్టు రాగా అతడిని ఇల్లందు స్పెషల్ జ్యుడీషియల్ కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఇల్లందు స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ టి. ఇంద్ర రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించడం జరిగింది ఎస్ఐ ఆలకుంట రాజేందర్ తెలిపారు. వాహన దారులు ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలను నడపొద్దన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్షలు పడే ఆస్కారం కూడా ఉందని స్పష్టం చేశారు. ఈ విధులలో హెడ్ కానిస్టేబుల్ నవీన్, కానిస్టేబుల్ సురేష్, కానిస్టేబుల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# టెండాల్ (అండర్ గ్రౌండ్) పోస్టు భర్తీ కోసం ప్రాక్టికల్ టెస్ట్ నిర్వహణ

## – పరిశీలించిన అధికారులు











**కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 18 – ప్రజాజ్యోతి:** కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని మైన్ నందు టెండాల్ (అండర్ గ్రౌండ్) పోస్టు కోసం కొత్తగూడెం ఏరియా యాజమాన్యం ప్రాక్టికల్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ టెండాల్ (అండర్ గ్రౌండ్) పోస్టు 05 వేకెన్సీ ఉండగా అర్హత కలిగిన అభ్యర్థులు 02 (ఇద్దరు) దరఖాస్తు చేసుకున్నారు, వారి దరఖాస్తులను పరిశీలించిన తదుపరి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆదేశానుసారం బుధవారం టెండాల్ (అండర్ గ్రౌండ్) పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పద్మావతి ఖని మైన్ నందు టెండాల్ (అండర్ గ్రౌండ్) టెస్టును కమిటీ సభ్యులచే నిర్వహించడం జరిగింది. పద్మావతి ఖని మైన్ మేనేజర్ ఎం.వి.ఎన్. శ్యామ్ ప్రసాద్ టెండాల్ (అండర్ గ్రౌండ్) ప్రాక్టికల్ టెస్ట్ నిర్వహణకు కావాల్సిన పరికరాలను, వసతులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ ఎస్ఓటు జిఎం జి.వి.కోటిరెడ్డి, కమిటీ సభ్యులు ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, ఎజిఎం (పర్సనల్) జీ.వి.మోహన్ రావు, ఎస్ ఈ (ఐఈడి) కే.ఆర్. నాగభూషణం తో పాటు ఎం.వి.ఎన్. శ్యామ్ ప్రసాద్ పర్సనల్ డిపార్ట్మెంట్ సంబంధిత సిబ్బంది డి కిషోర్ కుమార్ , టెండాల్ (అండర్ గ్రౌండ్) పోస్ట్ కొరకు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి నాకు గాడ్ ఫాదర్

### మంత్రి సహకారంతో ఏదులాపురానికి భారీగా నిధులు తెస్తా.. మొదటి మున్సిపాలిటీని మోడ్రన్ గా తీర్చిదిద్దుతా.. చైర్ పర్సన్ అనిత వెల్లడి

ఖమ్మం రూరల్: ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి

మొదటిసారిగా ఏర్పడ్డ ఏదులాపురం మున్సిపాలిటీని మంత్రి రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో భారీగా నిధులు తెచ్చి, పురపాలకాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఏదులాపురం మున్సిపల్ మొదటి మహిళా చైర్ పర్సన్ పోకబత్తిని అనిత అన్నారు. పొంగలేటి తనకు గాడ్ ఫాదర్ గాడ్ ఫాదర్ తన మీద నమ్మకంతో మొదట గెలుపులోనే చైర్పర్సన్ పదవి ఇచ్చి ఆశీర్వదించారని, ఆయనకు అన్నివేళలా రుణపడి ఉంటానని అన్నారు. తనకు రాజకీయ అనుభవం లేకపోయినా, పరిపాలన విధమైన ఆలోచన ఉందని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా అన్ని వార్డులు పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని, మున్సిపాలిటీ సుందరీకరణ తన దేయమమని అన్నారు. గురువారం అనిత నివాసంలో ప్రజా జ్యోతి ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. పలు ప్రశ్నలకు ఆమె సమాధానం ఇస్తూ, ఉన్నత విద్యావంతులైన అభ్యుదయ భావాలు కలిగిన తన భర్త ఆనందరావు స్వగ్రామం పిండిప్రోలు గ్రామం అని చెప్పారు. ఉన్నత భావాలు కలిగిన కుటుంబం నుంచి వచ్చామని ఆయన ప్రోత్సాహం మేరకే రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, రాజకీయంగా ముందుండాలని, ప్రజా సేవకు రాజకీయాలు కేంద్ర బిందువని భావించి పోటీ చేశానని అన్నారు. స్వచ్ఛమైన మనసుతో వచ్చానని తాను తెల్ల కాగితం అని అన్నారు. నిజాయితీగా అవినీతి రహిత పాలన అందిస్తానని అన్నారు. ముఖ్యమంత్రి యనుమల రేవంత్ రెడ్డికి ముఖ్య సహచర మంత్రిగా ఉన్న పొంగులేటి, పాలేరులో ప్రాతినిధ్యం వహించటం, ఎదులాపురం మున్సిపాలిటీ అదృష్టం అన్నారు. మంత్రి నిధుల వరద పారిస్తారని తెలిపారు. ఐదేళ్లు అభివృద్ధి పైనే దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. తన పరిపాలనలో పొరపాట్లు దొర్లకుండ, మీడియా మిత్రులు సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.



## వైస్ చైర్మన్ ఇచ్చినందుకు వైరా ఎమ్మెల్యేకి కట్ల సంతోష్ సన్మానం

ఖమ్మం వైరా: ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి:

వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ గా కట్ల సంతోష్ ని, నియమించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్కి, మాజీ,తాజా జిల్లా అధ్యక్షులు నూతి



సత్యనారాయణ, పువ్వాళ దుర్గాప్రసాద్ లను బుధవారం కట్ల సంతోష్ కలుసుకొని ముగ్గురు నేతలకు శాలవాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిగా ఎమ్మెల్యే సంతోష్ కి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పురపాలక ప్రజలకు నిజాయితీగా పాలన అందించాలని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాజకీయంగా ఎదగాలని సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో అగ్రభాగాన ఉంచుతానని అన్నారు. ఈ సత్కారంలో చైర్ పర్సన్ డాక్టర్ చంద్రకళ భర్త లైన్స్ క్లబ్ మాజీ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, నారపనేని పల్లి సర్పంచ్ శిలం శేఖర్ రెడ్డి, వేముల రత్నాకర్, వాసిరెడ్డి రమేష్ తదితరులు ఉన్నారు.

## ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్

మొదటిపేజీ తరువాయి..

ఇబ్రహీపట్నం పోలీసులు. అతడి స్టేట్‌మెంట్‌ను న్యాయస్థానం రికార్డ్ చేసింది. బీఆర్ఎస్ నేతలు తనను బలవంతంగా చీరాలకు తీసుకెళ్లి రిసార్ట్‌లో బంధించారని, ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు దాదాపు 12 గంటల పాటు హైదరాబాద్ మొత్తం తిప్పి చీరాలకు తీసుకెళ్లారని యాదగిరి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం పంచాయితీ తెలంగాణ హైకోర్టుకు చేరింది.

కోర్టు ఆదేశాలతో ఇబ్రహీంపట్నం 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరిని హైకోర్టులో హాజరుపరిచారు పోలీసులు. ఆకుల యాదగిరి కనిపించడం లేదని కుటుంబసభ్యులు.. హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. యాదగిరిని హైకోర్టు ముందు హాజరుపరచాలని రెండు రోజులు క్రితం న్యాయస్థానం ఆదేశించింది. బుధవారం కౌన్సిలర్ యాదగిరిని కోర్టులో హాజరుపర్చారు పోలీసులు. దీంతో హైకోర్టు ముందు యాదగిరి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఫలితాలు వెల్లడైన తర్వాత 12 గంటలపాటు హైదరాబాద్‌లో తిప్పారని.. బలవంతంగా తనను చీరాల తీసుకెళ్లారని చెప్పారు యాదగిరి. రెండు రోజులపాటు చీరాలలోని రిసార్ట్‌లో ఉంచారని తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులతో నిన్న కౌన్సిల్ మీటింగ్‌కు హాజరైనట్లు ఆకుల యాదగిరి.. కోర్టుకు తెలియజేశారు. అతని స్టేట్‌మెంట్ పూర్తి అయిన తర్వాత హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. రోవైపు క్యాంపు పేరుతో తన భర్తను కిడ్నాప్ చేశారని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఆకుల యాదగిరి భార్య వసంత ఫిర్యాదు చేశారు. దీంతో యాదగిరి మిస్సింగ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఐపీసీ 363 కింద కిడ్నాప్ కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణ చేపట్టారు. ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, అతని తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డిపై ఆకుల యాదగిరి భార్య అనుమానాలు వ్యక్తం చేశారు. స్టే ఎత్తివేయడంతో ఇక ఎన్నికకు లైన్ క్లియర్ అయ్యింది.

# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం

మొదటిపేజీ తరువాయి..

పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో దేశంలోని పట్టణాలు, నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణ మైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు. దేశ పట్టణాభివృద్ధికి సంబంధించిన సదస్సులో మాట్లాడడం తనకు సంతోషంగా ఉందన్నారు. 2047 లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలంటే 1947 నుంచి భారత అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్యం÷–ర అనంతరం తొలి నాలుగు దశాబ్దాల్లో దేశంలో ప్రధాన ప్రాధాన్యతలు విద్యా వ్యవస్థ, నీటిపారుదల రంగాలేనని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి ఐఐటి,ఐఐటెం,ఐఐఎస్‌సి వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. 1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం , సాఫ్ట్ వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందని అన్నారు. భారత నిపుణులు

రింగ్ రోడ్ పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా ప్రకటించగా, 360 కి.మీ.ల రీజినల్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతాన్ని ప్యూర్ జోన్‌గా రూపొందించి తయారీ రంగానికి నిర్దేశిరచినట్లు చెప్పారు. ఈ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా అభివృద్ధి చేసి చైనా ప్లస్ 1 కు ప్రత్యామ్నాయంగా తెలంగాణను నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ తయారీ వృద్ధి గ్రీన్ ఎనర్జీ ఆధారంగా సాగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ విద్యుత్ వినియోగంపై ముఖ్యమంత్రి గణాంకాలను వెల్లడించారు. రాష్ట్రం రోజుకు సగటున 16,610 మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తోందని తెలిపారు. గత ఏడాది గరిష్ఠ డిమాండ్ 17,162 మెగావాట్లు నమోదైందని, ఈ ఏడాది అది 19,000 మెగావాట్లను దాటుతుందని అంచనాలున్నాయని వివరించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో గరిష్ట డిమాండ్ 34,000 మెగావాట్లకు చేరుతుందని అంచనా వేశారు. రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తిలో సుమారు 24.8? లేదా దాదాపు 25? గ్రీన్ సోర్సుల నుంచే వస్తోందని తెలిపారు. దేవిధంగా, 360 కిలోమీటర్ల పొడవు గల రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం కొనసాగుతోందని, రీజినల్ రింగ్ రైల్వే ప్రణాళికలు అమలులో ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు.. ఓఆర్ఆర్, ట్రిప్ ఆర్ మధ్య ప్రాంతాన్ని ప్రధాన తయారీ జోన్‌గా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు, ముఖ్యంగా డేటా సెంటర్లు, పరిశ్రమలు గ్రీన్ ఎనర్జీని కోరుకుంటున్నాయని తెలిపారు. తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న క్రమంలో వనరుల పెరుగుదలలో ప్రధాన భాగం గ్రీన్‌గా ఉండాలని తన సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈాతావరణ మార్పులు, కోవిడ్ ప్రభావాలను ప్రస్తావిస్తూ, ప్రస్తుత పరిస్థితిని క్లైమేట్ ఎమర్జెన్సీగా ముఖ్యమంత్రి అభివర్ణించారు. అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి సృష్టి, ఉత్పత్తి , వినియోగం పెంపు



సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలు సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్ వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ఎంచుకున్నాయని అన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు మన దేశంలో ఉన్నాయన్నారు. అయితే, ఈ టెక్ పురోగతిలో తయారీ రంగం ఎక్కువగా అవకాశాలు కోల్పోయినట్లు అభిప్రాయపడ్డారు.

కోవిడ్ అనంతరం ప్రభుత్వాల దృష్టికోణం మారిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో తయారీ రంగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత్వం కీలకంగా మారాయని అన్నారు. ఏ ఆర్థిక వ్యవస్థకైనా విద్యుత్ ఉత్పాదక వనరులే అసలైన కరెన్సీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగం అభివృద్ధికి కొలమానంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు. భవిష్యత్ అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధికి తెలంగాణను క్యూర్,ప్యూర్, రేర్ జోన్‌లుగా విభజించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్‌ను 160 కి.మీ. పొడవైన ఔటర్

కొనసాగుతూనే పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ మూడు జోన్‌లలో గ్రీన్ స్ట్రాటజీని అవలంబించిందని తెలిపారు. హైదరాబాద్ క్యూర్ ప్రాంతంలో ఎలక్ట్రిక్ వాహనాలపై పన్నులు తొలగించడంతో దేశంలో అత్యధికంగా ఇవిల స్వీకరణ పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలోనే ఇవి తయారీ కోసం సంస్థలతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థను పర్యావరణహితంగా మార్చే దిశగా 2 లక్షలకుపైగా ఆటోరిక్షాలను రీట్రోఫిట్ చేస్తుండగా, 3,500 కంటే ఎక్కువ ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తున్నామని చెప్పారు.

హైదరాబాద్ మెట్రోను ప్రస్తుత 71 కి.మీ. నుంచి 200 కి.మీ. పైగా విస్తరించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పరిశ్రమలను కోర్ అర్బన్ ప్రాంతం నుంచి పెరి అర్బన్ జోన్‌లకు తరలిస్తున్నా మన్నారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా మూసీ నది పునరుద్ధరణ, సరస్సులు, చెరువుల సంరక్షణ, వాటర్ గ్రిడ్, వనరుల నిర్వహణ ప్రణాళికలను ముఖ్యమంత్రి వివరించారు. హైడ్రా రూపంలో పర్యావరణ రక్షణకు ప్రత్యేక పోలీసు దళాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో వాతావరణ ప్రమాదాలను తగ్గించి నగరా న్ని సురక్షితమైన, వేగంగా అభివృద్ధి చెందే నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. తెలంగాణను మొత్తం దేశానికి ఆదర్శంగా నిలబెట్టడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

## రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు భవనాలు శాఖ కీలకం

మొదటిపేజీ తరువాయి..

ప్రధాన దృష్టి సారించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 2047 రైసింగ్ తెలంగాణ నినాదంలో రాష్ట్ర రోడ్ నెట్వర్క్ అభివృద్ధి అత్యంత కీలకం కానుందన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర రోడ్ నెట్వర్క్ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారు..

హ్యామ్ రోడ్ల నిర్మాణంతో రాష్ట్ర వ్యాప్తంగా అద్దం లాంటి రోడ్లు నిర్మించబోతున్నాం. ఇప్పటికే ఉన్న బాలారిష్టాలు దాటేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేశాం..అధికారులు కూడా మనసుపెట్టి పనిచేయాలి.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వాటాపై కన్ఫ్యూజన్ లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలి.. హైదరాబాద్–విజయవాడ (ఎన్హెచ్ 65) 8లేన్ విస్తరణ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి. పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని మరోసారి కోరతా.. తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన రోడ్డు...

ఇది పూర్తయితే హైదరాబాద్ నుండి విజయవాడ రెండున్నర గంటల్లో చేరుకోవచ్చు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా కేంద్ర సహకారం అందించే ప్రాజెక్టుల్లో వేగం పెంచాలని కేంద్ర మంత్రులను కలుస్తానని కోమటిరెడ్డి తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో కోర్టులకు బాంబు బెదిరింపులు

మొదటిపేజీ తరువాయి..

స్క్వాడ్ బృందాలతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కోర్టుకు ఉదయం బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. దీంతో కోర్టు సిబ్బంది త్రీ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. దాంతో కోర్టు ప్రాంగణంలో బాంబు, డాగ్ స్క్వాడ్‌లతో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ బాంబు కాల్ రావడంతో.. న్యాయవాదులు, కక్షిదారులను కోర్టు ప్రాంగణం నుంచి పోలీసులు బయటకు పంపేశారు. అలాగే ఈ కాల్ ఎక్కడి నుంచి వచ్చిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు కోర్టులో ఎక్కడా బాంబు ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో ఈ ఫోన్ కాల్ ఆకతాయి చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు అనంతపురం కోర్టుకూ ఇదే తరహా ఫోన్ కాల్ వచ్చింది. ఇక తెలంగాణలో పలు కోర్టులకు ఈ-మెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు అందాయి. ఆ జాబితాలో నాంపల్లి కోర్టు సైతం ఉంది. మధ్యాహ్నం 12.05 గంటలకు కోర్టుల్లో బాంబు పేలుతుందంటూ ఈ మెయిల్‌లో అగంతకులు పేర్కొన్నారు. దాంతో కోర్టులోని సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారులను బయటకు పంపి పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. అలాగే కరీంనగర్ కోర్టులో సైతం తనిఖీలు కొనసాగుతున్నాయి. గతంలో సైతం ఇదే తరహాలో కోర్టులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. అయితే మళ్లీ అలాగే బాంబు బెదిరింపులు రావడంతో పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. దాంతో కోర్టుల్లో బాంబు, డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలు ఇంకా కొనసాగుతున్నాయి.


## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

మొదటిపేజీ తరువాయి..

ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్ నందు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక , రెండు పడకల గదుల ఇండ్లపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఇళ్ల మంజూరీలో పారదర్శకతగా వ్యవహరిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందించటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎల్ వన్ కింద 4800 మంది అర్హులైన ఇళ్ల స్థలాలు ఉన్న పేదలకు రెండు పడకల గదుల ఇల్లు నిర్మించుటకై నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అలాగే ఎల్ టు (ఒ2) కింద హైదరాబాద్ జిల్లాలో నాలుగు లక్షల



ఇరవై రెండు వేలకు పైగా దరఖాస్తులు వివిధ నియోజకవర్గాల నుండి పేద ప్రజలు అందజేశారని మంత్రి వివరించారు. హైదరాబాద్ మహానగరంలో స్థలాలు సేకరించి జీ ప్లస్ 5–10 వరకు ఇందిరమ్మ ఇల్లు చేపట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి వివరించారు.. పెండింగ్ లో ఉన్న 2 బిహెచ్‌కె ఇళ్ల పనులు పూర్తి చేసి అర్హులకు అందించాలని అధికారులకు సూచించారు.ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయి.. లబ్ధిదారులు ఎంత మంది తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో 2 బిహెచ్‌కె లబ్దిదారులకు అందించమని ఇంకా పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ,అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై శాసనసభ్యులతో కలిసి మంత్రులు సమీక్షించారు. తదుపరి హైదరాబాద్ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల శాసనసభ్యుల అభిప్రాయాలను ఈ సందర్భంగా స్వీకరించి చేపట్టే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, పిడి హౌసింగ్ అశోక్ చక్రవర్తి, ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967